కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



గండీడ్ : మండలంలోని చిన్నవార్వాల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌తో సహా 15 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఎమ్మెల్యే నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో సర్పంచ్, పీఏసీఎస్ డైరెక్టర్ అశోక్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి రాములు ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఉపరి గోపాల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ 1

మహబూబ్‌నగర్

గురువారం 14 సెప్టెంబర్ 2023 www.navatelangana.com

ఘనంగా బోనాలు

మిడ్జిల్ : మండల కేంద్రంలో పాటు వెలుగోముల గ్రామంలో పోచమ్మ కోట మైసమ్మ బోనాలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను తలపై పెట్టుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు రైతులు ఎడ్లబండ్లతో ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహించి డప్పు వాయిద్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుదర్శన్ మాట్లాడుతూ , తెలంగాణ ప్రభుత్వం గ్రామ దేవతలకు ఎంతో ప్రాధాన్యతస్తుందని బంగారు తెలంగాణలో ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో పండుగలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శశిరేఖ బాలు, మాజీ జెడ్పీటీసీ హైమా వతి బాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ కాంతమ్మ బాలస్వామి, మిడ్జిల్ ఎంపీటీసీ మహమ్మద్ గౌస్ , పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అల్వాల్ రెడ్డి సర్పంచులు రాధిక వెంకట్ రెడ్డి, అంజమ్మప్రజా సంఘాల నాయకులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ ,బీజేపీ, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల బతుకులు అయోమయం

- 70 వేల మంది కార్యకర్తల బతుకులు దయనీయం
- 45 ఏళ్లుగా వెట్టి చాకిరి
- పాలకుల మాటలు హాస్యాస్పదం
- ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు ఉద్యమం

45 సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నాము. 40 రోజుల క్రితం ఉద్యోగంలోకి వచ్చిన అటెండర్ 30 వేల వేతనం తీసుకుంటున్నారు. మాకు మాత్రం నెలకు 11 వేలు ఇచ్చి అవమాన పరు స్తున్నారు. మా పిల్లలు వేసుకునే బట్టలు తీసుకునే ఆహారం దయనీయంగా ఉంది. ప్రభుత్వ శాఖలో ఉంటూ పనిచేస్తున్న ఉద్యోగస్తుల మధ్య గీతలు గీస్తోంది. మహిళలు పనిచేసే అంగన్వాడి రంగంలో వేతనాలు పెంచకుండా వివక్ష కనబ రుస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేసి భద్రత కల్పించాలని కోరుతూ నాలుగు రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ధర్నాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.



నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

గ్రామాలలో ఎల్కేజీ యూకేజీ చిన్నారులకు విద్యా బోధన కంటే ముందే వారిని పాఠశాలకు వెళ్లడానికి బోధన కేంద్రాలుగా అంగన్వాడి కేంద్రాలు పని చేస్తున్నాయి. గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారం అందించడం మొదలుకొని చిన్నారులు పెరిగి పై చదువులకు వెళ్లే వరకు అంగన్వాడి కేంద్రాలు అత్యంత కీలకంగా పని చేస్తాయి. ముఖ్యంగా చిన్నారులు గర్భిణులకు పోషకపదార్థాలు అందజేయడంలోనూ వీరు ప్రధాన భూమిక పోషిస్తారు. పాఠశాలలో చిన్నారులకు మూతి ముక్కు కడిగి అన్ని రకాలుగా ఆలనా పాలన చేసే ఈ శాఖ కు బడ్జెట్ కేటాయించడంలోనూ పాలకులు వివక్ష చూపుతున్నారు. ఈ రంగంలో పనిచేస్తున్న వారు అత్యధికులు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు కావడం విశేషం. స్త్రీ శిశు సంక్షేమ శాఖతో పాటు అనేక సంక్షేమ పథకాలకు ప్రచారం కల్పించడమే గాక అమలు చేయడంలోనూ వీరు ప్రధానంగా ఉంటారు. ఇన్ని పనులు నిర్వహిస్తున్నప్పటికీ వీరికి కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కనీస సౌకర్యాలు అమలు కావడం లేదు. ఇక్కడ అంగన్వాడి టీచర్లకు గ్రాట్యూటీ చెల్లించడం లేదు. అంగన్వాడీ కార్యకర్తలను టీచర్లుగా పిలవాలని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పి వారికి కనీస వేతనాలు అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అడగక పోయినా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు. వీఆర్ఏలను క్రమబద్ధీకరణ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి. ఇన్ని చేసిన ప్రభుత్వానికి 100శాతం మహిళలు ఉన్న అంగన్వాడీ వ్యవస్థపై ఎందుకు దృష్టి సారించడం లేదో తెలియడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు కనీస వేతనాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు. పర్మినెంట్ చేసి నెల వేతనం 26000 ఇవ్వాల్సిందేనని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సి ఉంది. ఉద్యోగ విరమణ సమయంలో టీచరుకు రూ. 10 లక్షలు ఆయాకు 5 లక్షలు ఇవ్వాలి. పెంచిన ఉద్యోగ వయసును తగ్గించి 60 సంవత్సరాలకే నిర్ణయించాలి. ప్రభుత్వ బీమా సౌకర్యం అయిదు లక్షలు చెల్లించాలి. నిబంధనల మేరకు పదోన్నతులు కల్పించాలి. సీనియార్టీని బట్టి ఇంక్రిమెంటుతోపాటు వేతనంలో వ్యత్యాసం ఉండాలి. బడ్జెట్ కేటాయించి అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి..

ప్రభుత్వం సమ్మె చేస్తున్న అంగన్వాడి టీచర్లు ఆయాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. తెలంగాణ రాష్ట్రము వచ్చిన తర్వాత స్కీం వర్కర్ వ్యవస్థను లేకుండా చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ఇచ్చిన హామీ మరిచారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడమే గాక కనీస వేతనం నెలకు 26,000 అందివ్వాలి. లేనిచో మునుముందు అంగన్వాడి ఆయాలు టీచర్ల చేత ఉద్యమాన్ని చేపడతాం.



– చంద్రకళ , అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు

కనీస వేతన చట్టం అమలు చేయాలి..

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. ముఖ్యంగా బాలింతలు గర్భిణీలు చిన్నారులకు పౌష్టికాహారం అందించే అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. కనీస వేతన చట్టం ప్రకారం నెలకు 26,000 ఇవ్వాలని ఉన్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ లో పనిచేస్తున్న టీచర్లు ఆయాలకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస వేతనం అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.



– ఆర్ శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై .. బీఆర్ఎస్‌లోకి వలసలు : ఎమ్మెల్యే





జడ్చర్ల : గత తొమ్మిదేళ్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నిరంతరంగా పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం జడ్చర్ల మేస్త్రీల సంఘం నుంచి 80 మంది, పాత బజార్ నుంచి 20 మంది బీఆర్ఎస్‌లో చేరారు. రాజపూర్ మండలం ఖానాపూర్ గ్రామ పరిధి సేవ్య తండాకు చెందిన రాజు నాయక్ ఆధ్వర్యంలో దాదాపు 100 మంది తండా మొత్తం ఏకగ్రీవ తీర్మానం చేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా జడ్చర్ల మేస్త్రీల సంఘం నుంచి 80 మంది, పాత బజార్ నుంచి 20 మంది పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను, జరుగుతున్న అభివృద్ధిని ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి సిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..

జడ్చర్ల మున్సిపాలిటీ 10వ వార్డు పోచమ్మ గుడి దగ్గర నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాయని అన్నారు. రానున్న ఎన్నికలలో పనిచేసే నాయకుడిని ప్రజల కోసం పనిచేసే పార్టీని గెలిపించాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దోరే పల్లి లక్ష్మీ రవీందర్, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, కౌన్సిలర్లు కుమ్మరి రాజు, ఆలూరు శశికిరణ్, చైతన్య చౌహన్, దేశవాళి సతీష్ కుమార్, మహేష్, లత,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎండి ఇర్ఫాన్ బాయ్, పాలాది రామ్మోహన్, దోరేపల్లి రవీందర్, మాలిక్ షాకీర్, సందీప్ గౌడ్, బాలరాజు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ ..

జడ్చర్ల మండలం మున్సిపాలిటీ పరిధిలో 150 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందు పాలించిన ప్రభుత్వాలు పేదలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ప్రతి కుటుంబం లబ్ధి పొందింది అన్నారు. వచ్చే ఎన్నికలలో పనిచేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే బీఆర్ఎస్‌ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ దొరపల్లి లక్ష్మీ రవీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, మూడ డైరెక్టర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్యకర్తలు , లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్స్‌పై బెదిరింపులు ఆపాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్



జడ్చర్ల: రాష్ట్రప్రభుత్వం అంగన్వాడీ టీచర్లను బెదిరింపులకు గురిచేయడం ఆపాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. బుధవారం జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సీఐటీయూ ఆధ్వర్యంలో మూడోరోజు సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం 1926 చట్ట ప్రకారం 14 రోజుల ముందు సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెలోకి వెళ్లడం జరిగిందని, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం పోరుబాట పట్టినారన్నారు. మన పక్క రాష్ట్రాలలో మాదిరిగా తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్, అస్సాం ,కర్ణాటక తదితర రాష్ట్రాలలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్, పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని గుర్తు చేశారు. అంగన్వాడీ టీచర్లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య ,జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్ ,భాగి కృష్ణయ్య, వాషియా బేగం ప్రభావతి సరోజ ,రాజ్యలక్ష్మి ,మహేశ్వరి, కవిత, పద్మ ,లక్ష్మి నరసమ్మ, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

చించోలి హైవే పనులు వేగవంతం చేయాలి : మంత్రి



మహబూబ్ నగర్ : 167 నెం. జాతీయ రహదారిలో భాగంగా నిర్మిస్తున్న మహబూబ్ నగర్ –కోసిగి– చించోలి రహదారి పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, యువజన సర్వీసులు, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ఆదేశించారు. బుధవారం అయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జాతీయ రహదారి సంస్థల అధికారులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రహదారి నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన 596 మంది బ్యాంక్ అకౌంట్ లను రేపటిలోగా సేకరించి తక్షణమే నష్టపరిహారాన్ని వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ నెల 14న పాలకొండ బైపాస్ వద్దనుంచి బండమీదిపల్లి వరకు నిర్మించే రహదారి పనులను ప్రారంభించే ఏర్పాటు చేయాలన్నారు. బండమీది పల్లి, పాలమూరు విశ్వవిద్యాలయం, వీరన్నపేట్, డంపింగ్ యార్డ్, చిన్నదర్పల్లి వరకు నిర్మించే పనులను సైతం ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేయాల్సిందిగా జాతీయ రహదారుల సంస్థ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ రహదారికి ఇదివరకే జాతీయ రహదారి అనుసంధానంగా ఉండడం, భారత్ మాల రహదారి అనుసంధానంగా ఉండడం, మహబూబ్ నగర్ పట్టణం గుండా వెళ్తుండడం ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం 2 లైన్ల రహదారి మంజూరు ఉన్నందున చిన్నదర్పల్లి, హన్వాడ వరకు నాలుగు లైన్ల రహదారికి అవసరమైన నిధుల కోసం అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాల్సిందిగా ఆదేశించారు. మహబూబ్ నగర్, కోస్గి – చించోలి రహదారి నిర్మాణం సందర్భంగా, చినదర్పల్లి, నాయినోని పల్లి, హన్వాడలలో ఇండ్లు, స్థలాలు, మసీదులు, దేవాలయాలు, దర్గాలు కోల్పోతున్న దృష్ట్యా జాతీయ రహదారి అధికారులు తక్షణమే ఆ గ్రామాలు సందర్శించి బాధితులతో మాట్లాడి రోడ్డు పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే వారితో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టర్ రవి నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు,మున్సిపల్ చైర్మన్ కె.సీ నర్సింహులు, జాతీయ రహదారుల సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, డిప్యూటీ ఇంజనీర్ రమేష్ బాబు, జీఎం దివాకర్ రెడ్డి, టీం లీడర్ సీనయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, అర్బన్ తహసిల్దార్ నాగార్జున, ఆర్.ఐ చైతన్య తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్



హన్వాడ : మండలంలోని మునిమోక్షం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సభ బుధవారం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర కమిటీ ఈ నెల 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు గ్రామ గ్రామాన జరపాలని పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం భూమి, భుక్తి , దొరల గడీల పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహత్తర పోరాటం అని అన్నారు.ఈ పోరాటంలో హిందూవులు, ముస్లింలు ఎందరో అమరులయ్యారని అన్నారు. మండల కార్య దర్శి ఏ లక్ష్మయ్య మాట్లాడుతూ గృహలక్ష్మి ,రేషన్ కార్డు, రైతు రుణమాఫీ లాంటి సమస్యలపై ప్రజల ఉద్యమాలలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలయ్య ,శ్రీకాంత్ , వెంకటయ్య , శ్రీనాథ్ పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరత్వానికి మలినం చేస్తున్న కేంద్రం

– సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ



మహబూబ్‌నగర్ : నీజాం రాచరిక నియంతృత్వానికి వ్యతిరేకంగా గడీల కోటల బద్దలు కొట్టి విశేష త్యాగాలు చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల చారిత్రక త్యాగాల చరిత్ర కలిగిన అమరత్వానికి కేంద్ర ప్రభుత్వం మలినం మరకలు అంటించే విధంగా కుట్రలు పన్నుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.బాల నరసింహ తీవ్రంగా ధ్వజమెత్తారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో 75వ తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాల పురస్కరించుకొని తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం సాయుధ పోరాటం వార్షికోత్సవ సభను నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో వెయ్యి పడగలతో బుస కొడుతూ తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను అణచివేసిన నాటి రజాకార్ల నిజాం ముష్కర పాలనకు వ్యతిరేకంగా సీపీఐ ఆంధ్ర మహాసభ పేరుతో గ్రామ గ్రామాన గుతుపల సంఘాలు పెడుతూ పటేల్ పట్వారి పెత్తందారుల వ్యవస్థను రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మద మోహినిద్దీన్ చంద్ర రాజేశ్వరరావు చాకలి ఐలమ్మ బందగి దొడ్డి కొమరయ్య లాంటి మహానేతల నాయకత్వంలో కూకటివేలతో పెకిలించిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని కొనియాడారు. పదివేల గ్రామాలకు విముక్తి కల్పిస్తూ పది లక్షల ఎకరాల భూమిని ఎర్రజెండా పేదలకు పంచిందని గుర్తు చేశారు. సాయుధ పోరాటంలో ఎలాంటి పాత్ర, వాసన లేని బీజేపీ నేడు సాయిధ పోరాట ఘట్టాలను చరిత్రను వక్రీకరిస్తూ పవిత్రమైన పోరాటాన్ని హిందూ, ముస్లిం తగాదాలుగా విష ప్రచారం చేస్తుందన్నారు. తెలంగాణ అస్తిత్వం కోసం ఏర్పడ్డ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఎందుకు అధికారికంగా నిర్వహించలేకపోతున్నదో తెలంగాణ సమాజానికి చెప్పాల్సిన నైతిక బాధ్యత ముఖ్యమంత్రికి ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి విధ్వంసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా సెప్టెంబర్ 17న హైదరాబాద్ నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను సీపీఐ నిర్వహిస్తున్నదని ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బీ.బాలకిషన్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్, అల్వాల్ రెడ్డి, పీ.సురేష్, డీ.రాము, సీపీఐ జిల్లా నాయకులు శంకర్ నాయక్, కోటక్రద నరసింహ,అమర జ్యోతి, సీ.రాజు, లక్ష్మణ్, పవన్, శ్రీను,ఆంజనేయులు, మొగిలన్న, రంగన్న, దేవానంద్, ప్రసాద్, యాదయ్య, కేశవులు, శివ, గుడ్ బాషా, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

సీడబ్ల్యూసీ సమావేశం గొప్ప విషయం

- ఏఐసీసీ పార్లమెంట్ పరిశీలకులు మోహన్ కుమార్ మంగళం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

సీ డబ్ల్యూ సీ సమావేశాన్ని తెలంగాణలో ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఏఐసీసీ పార్లమెంట్ పరిశీలకులు మోహన్ కుమార్ మంగళం అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 'విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర మూడు రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నప్పటికీ తెలంగాణలో సీడబ్ల్యూసీ సమావేశం నిర్వహిస్తుండడం ఇక్కడి ప్రాంతానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 17న హైదరాబాద్లో బహిరంగసభ తర్వాత రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటిస్తారని తెలిపారు. సోనియాగాంధీ ప్రకటించే గ్యారంటీ స్కీమ్ లను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని దోచుకుంటున్నదని ఆరోపించారు. 17న జరిగే విజయభేరి బహిరంగ సభలో డిక్లరేషన్లతో పాటు గ్యారంటీ స్కీమ్ లను సోనియాగాంధీ ప్రకటిస్తారని తెలిపారు. సభలో జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు జంగయ్య యాదవ్ మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, ఇవి ప్రజలను మోసం చేస్తున్నట్లు తెలిపారు. విజయభేరి సభకు ప్రతి బూత్ నుంచి 50 మంది కార్యకర్తలు తరలిరావాలని కోరారు. అంతకుముందు సభపై నియోజకవర్గాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎర్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ గౌడ్, నాయకులు ఎస్ పీ వెంకటేశ్, సీజే బెనహర్, అవేజ్, లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాద్రీ, రాములు యాదవ్ పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో .. పండుగలు జరుపుకోవాలి : ఎస్పీ



మహబూబ్‌నగర్ : జిల్లాలో అన్ని పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ కే నరసింహ సూచించారు. బుధవారం అల్మాస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పీస్ కమిటీ మీటింగ్, ఉత్సవ కమిటీ సభ్యులు, మత పెద్దలతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 18న గణేష్ చతుర్థి ఉత్సవాలు ప్రారంభం, 28న మీలాదన్నబీ పండుగ ఉన్నందున ఆయా పండుగలను ప్రజలు సామరస్యంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. వినా యక మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో సురక్షిత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా తగిన జాగ్రత్తలు మండపాల నిర్వహకులు పాటించాలన్నారు, నిమజ్జనం నిర్వహించే దేశాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వినాయకుని విగ్రహ మండప నిర్వాహకులు తమ తమ వినాయక మండలి కార్యనిర్వాహక బృందంవివరములు కింద తెలుపబడిన వెబ్ సైట్ లో లింక్ ను ఉపయోగించి ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మున్సి పల్ కమిషనర్ ప్రదీప్ గారు, ఎడి విద్యుత్ శాఖ అధికారులు, డిఎస్పి మహేష్ గారు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సైదులు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నాగార్జున వన్టౌన్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల హత్యలన్నీ ప్రభుత్వ హత్యలే : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ కుమ్మెర గ్రామంలోని భూ నిర్వాసితుడు అల్లోజీ ఆత్మహత్య ప్రభుత్వ హత్యనే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వట్టెం రిజర్వాయర్ నిర్మాణపు పనులలో ఉన్న వ్యవసాయ భూమిని కోల్పోవడం ఆదుకోవాల్సిన పాలకులు బెధిరింపులకు దిగడం వల్లే మనోవేదనకు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆరోపించారు. 2016లో ఎకరాకు 4, లక్షల 50 వేల రూపాయలు చెల్లించేలా అవార్డును ప్రకటించినప్పటికీ అల్లోజి కోర్టును ఆశ్రయించడం జరిగిందని కాళేశ్వరం ప్రాజెక్టుకు ఏ విధంగా పరిహారం చెల్లించారో అదేవిధంగా తమ భూములకు ఎకరాకు రూ.12 లక్షల 50 వేలు చెల్లించాలని కోరడం జరిగిందని అధికారులు తప్పిదంగా వ్యవసాయ భూమి కాదు గుట్టల భూమిగా పేర్కొనడం వల్లే కోర్టు ఎకరాకు రెండు లక్షల 4 వేల రూపాయలకు స్వాధీనం చేయాలనే తీర్పునివ్వడంతో ఆవేదనకు గురైనట్లు తెలిపారు. ఈ హత్యకు మొదటి ముద్దాయిగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రెండవ ముద్దాయిగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పేరు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేస్తామని భూ నిర్వాసితులు ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డాక్టర్ నాగం శశిధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా నిలుస్తామని నిర్వాసితులకు న్యాయం చేయకపోతే వారి పక్షాన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 55 శాతం పూర్తి కానప్పటికీ ప్రజలను మోసం చేసేందుకు ఒక్క మోటార్ను ప్రారంభించేందుకు ఈ నెల 16న ముఖ్యమంత్రి కేసీఆర్ రావడం జరుగుతుందని , మోసాలను తిప్పి కొట్టాలని కోరారు. బాధిత రైతు కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ. 25 లక్షలను మంజూరు చేయాలని పేదలను బలహీనులుగా పరిగణిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు రాబోయే రోజులలో రైతులే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవి యువ నాయకులు డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు హబీబ్ , టీపీసీసీ సభ్యులు బాలా గౌడ్ , వివిధ మండలాల అధ్యక్షుడు లక్ష్మయ్య , కోటయ్య , రాములు, ప్రముఖ న్యాయవాది రాజేందర్ , మున్సిపాలిటీ అధ్యక్షులు తిమ్మాజీపేట పాండు ఐ ఎన్ టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు పర్వతాలు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

సబండ వర్గాలకు అండగా తెలుగుదేశం పార్టీ



మహమ్మదాబాద్ : సంబండ వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ అ న్నారు. బుధవారం ఉమ్మడి గండిడ్, మహమ్మదాబాద్ మండల కేంద్రాలలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం దేశ పల్లి ఎక్స్ రోడ్ లో పల్లవి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. మొదటగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ని అరెస్టు చేసి జైల్లో పెట్టినందుకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గండేడ్ మండల పరిధిలోని ఆసిరెడ్డిపల్లి, మన్సూర్ పల్లి, జానంపల్లి గ్రామాల నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నుంచి దా దాపు 150 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ సమక్షంలో చేరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృ తి విభాగ అధ్యక్షులు చంద్రా స్, మాజీ ఎంపీపీలు కొమురెల్లి లక్ష్మయ్య, అలివేలు అనురాధ, టిడిపి సీనియర్ నాయకుడు బాలముకుందం, టీడీపీ కార్యకర్తలు రామన్న మాదిగ, వెంకటయ్య, చంద్రయ్య ఆశన్న, కిష్టయ్య, చంద్రయ్య, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

పెబ్బేరు : మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి చెందిన బోయ స్వామి 4నెలల క్రితం పక్షవాతంతో కాలు చేతులు పడిపోయాయి. ఇతను కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. విషయాన్ని మండల కాంగ్రెస్ ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి ధారపోగు వెంకటేష్, బెరికి లక్ష్మయ్య మండల ఉపాధ్యక్షులు మేఘారెడ్డికి తెలిపారు. స్పందించిన మేఘారెడ్డి తన అనుచర గణంతో బోయస్వామి కుటుంబానికి 5వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేయించారు. మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మాకు మేఘారెడ్డి ఆర్థిక సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, గ్రామ అధ్యక్షులు కావలి చిన్నోడు, పిట్ట రాములు, ఆటో బాలస్వామి(జానీ), కేశపాగా రాములు పాల్గొన్నారు.

టెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

వనపర్తి రూరల్ : జిల్లాలో ఈనెల 15న తెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న టెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు తెలిపారు. రెండు పేపర్లకు కలిపి 12,733 మంది అభ్యర్థులు ఉన్నారని ఉదయం 7186 మంది , మధ్యాహ్నం 5547 మంది హాజరవుతారని ఈ పరీక్ష రాసేందుకు జిల్లాలో మొత్తం 55 సెంటర్లను ఏర్పాటు చేశామని, వీటిలో ఉదయం 30 సెంటర్లు మధ్యాహ్నం 25 సెంటర్లు ఏర్పాటు చేశామని పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు మొబైల్ ఫోన్లు స్మార్ట్‌వాచ్‌లు ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడదని పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ నందు ఫోటో లేకుంటే ఫోటో అతికించి గజిటెడ్ అధికారి ద్వారా సంతకం చేయించుకొని రావాలన్నారు. పరీక్షా కేంద్రానికి తప్పనిసరిగా హాల్ టికెట్ తీసుకొని రావాలని తెలిపారు.

క్షయ వ్యాదిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకోవాలి

మదనాపురం : క్షయ వ్యాదిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ భవానిరెడ్డి అన్నారు. మదనాపురంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం మండలంలోని 15మంది టీబి రోగులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడారు. వైద్యుల చికిత్సతో సూచనలను పాటిస్తూ సమయానికి మందులను వేసుకొంటే ఆరోగ్యం పట్ల చాలా మంచిదని వెల్లడించారు. రోగుల కోసం ప్రత్యేకంగా ప్రతినెల ఎంపీఆర్ క్రషర్ యజమాని బానుప్రకాష్ గుప్త పోషకాహార కిట్లని దాతృత్వంగా ఇవ్వడం సంతోషమన్నారు. రోగులు సమయానికి పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం అయుష్మాన్ భవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రమీల, వైద్య సిబ్బంది సురేష్ గౌడ్, డీఈఓ విజయ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇబ్బందులు రాకుండా బందోబస్తు ఏర్పాటు చేయండి

మదనాపురం : మదనాపురం పట్టణ కేంద్రంలో ఎంతో కాలం నుండి పందుల బెడద వల్ల పారిశుధ్యం లోపిస్తుందని సర్పంచ్ రామ్ నారాయణతో పాటు గ్రామస్తులు అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై మురళిని కలిసి బందోబస్తు ఏర్పాటు చేయాలని పంచాయతి కార్యదర్శి జారీ చేసిన వినతి పత్రాన్ని అందజేశారు. గత కొంత కాలంగా పందుల యజమానులకు సూచనలు కల్పిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. పందులు ఊర్లలో తిరగడమే కాకుండా, ఇండ్లలోకి వచ్చి బీభత్సం సృష్టిస్తున్నాయని వాపోయారు. వాటి వల్ల అనేక రోగాల బారిన ప్రజలు పడుతున్నారని వెల్లడించారు. నేడు పందులను పట్టుకెళ్ళడానికి ప్రావీణ్యత కలిగిన వ్యక్తులు మదనాపురంకి వస్తున్నారన్నారు. యాజమానుల నుండి ఇబ్బంది వారు కలగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.

రవీందర్ రెడ్డికి మాజీ మంత్రి పరామర్శ

వీపనగండ్ల : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రెడ్డి బుధవారం ట్రాక్టర్ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వారి ఇంటికి వెళ్లి రవీందర్ రెడ్డిని పరామర్శించారు. వీరి వెంట మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం, నారాయణరెడ్డి, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్, డైరెక్టర్ పసుపుల, నరసింహ, మహేష్ , గోపి ఉన్నారు.

డాక్టర్ వంశీకృష్ణకు ఉత్తమ పురస్కారం

వీపనగండ్ల : కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వంశీకృష్ణ క్షయ రోగులకు తన సొంత ఖర్చులతో పౌష్టికాహారానికి సహకరించారు. దీంతో జిల్లా కేంద్రంలో బుధవారం కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ప్రశంస పత్రంతో పాటు, శాలువాతో ఘనంగా సత్కరించారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా నందుగల మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాల బాలికల నందు పీజీటీ ఫిజికల్ సైన్స్ పోస్టుకు ఎంఎస్‌సీ, బీఈడీ పూర్తి చేసి మూడు సంవత్సరాల అనుభవం గల అమ్మాయిలు అర్హులని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.పద్మావతి తెలిపారు. దరఖాస్తు చేయదలచిన వారు తమ దరఖాస్తు పత్రంనకు అర్హత పత్రాలు జోడించి సంబంధిత విద్యాసంస్థ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాల బాలికల వనపర్తి నందు ఈనెల 19న సాయంత్రం 5గంటలకు వరకు సమర్పించాలన్నారు. పూర్తి వివరాలకు మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాల బాలికల వనపర్తి నందు సంప్రదించాలని ఫోన్ నెంబర్ 6300117202 ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

యువతను ప్రోత్సహిస్తున్న మేఘారెడ్డి

పెబ్బేరు : మండలం కంచిరావుపల్లి గ్రామంకు చెందిన బొల్లి నరసింహ, బొల్లి ఇందిరమ్మ కూతురు మక్ష కావ్య ఇటీవలే ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థిని ఫీస్ కొరకు 27వేల ఆర్థిక సహాయం చేసి, సన్మానం చేసి మిగతాపై చదువుల కొరకు నా సహాయం ఉంటుందని తెలియజేసి అభినందించిన మేఘా రెడ్డి ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామం కాంగ్రెస్ పార్టీ బృందం మేఘారెడ్డికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


రుణమాఫీ వివరాలపై ఆరా తీసిన మాజీ మంత్రి

వీపనగండ్ల : మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంకు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం సందర్శించారు. బ్యాంకు మేనేజర్ రవీంద్ర బాబుతో మాట్లాడి బ్యాంకు పరిధిలో ఎంతమంది పంట రుణమాఫీ రైతులు అర్హులు ఉన్నారు. ఎంతమందికి రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాలో జమ అయ్యాయి ఇంకా ఎంతమందికి జమ కావాల్సి ఉంది పలు వివరాలను మేనేజర్ రవీంద్రబాబును అడిగి తెలుసుకున్నారు రైతులకు ఇబ్బంది కలగకుండా సేవలు అందిస్తూ కొత్తగా రుణాలు ఇవ్వాలని సూచించారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్‌కు 13 పంచాయతీల ఎంపిక

వనపర్తి : స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023లో భాగంగా జిల్లాలో 10 మండలాలలో 13 గ్రామ పంచాయతీలకు గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేశారు. జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవోలు, ఎంపీఓలకు బహుమతులు ప్రధానం చేసి సన్మానించారు. ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేయబడిన గ్రామపంచాయతీలు అమరచింత మండలం నాగల కడుమూరు, పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి, పెద్దమందడి మండలం చిన్న మందడి, పెబ్బేరు మండలం బూడిదిపాడు, రేవల్లి మండలం చీరిక పల్లి, మదనాపూర్ మండలం కొన్నూరు గ్రామం, ఘనపూర్ మండలం మానాజీపేట, పెబ్బేరు మండలం శాకాపూర్, శ్రీరంగాపూర్ మండలం బాలాపూర్, వనపర్తి మండలం రాజపేట, గోపాల్‌పేట మండలం ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేయబడ్డాయి. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపిక చేయబడిన వాటికి లక్ష రూపాయలు అభివృద్ధి పనులకు మంజూరు చేశామన్నారు. ఇదే విధంగా పల్లె ప్రగతి జీపీ బిల్డింగ్స్ కమిటీ సో పెట్‌లపై మాట్లాడారు. కమ్యూనిటీ సోఫెట్‌లు వారంలోగా గ్రామానికి ఒకటి పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్డిఓ, డిపిఓ, డిఎల్‌పిఓ, ఏసిఎల్బి, ఎంపిడిఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

అసహాయ కుటుంబానికి ఆర్థిక సాయం



రేవల్లి : గోపాల్‌పేట గ్రామంలో అనారోగ్యంతో కొంకి నాగమ్మ అనే మహిళ మరణించిన విషయం తెలుసుకొన్న, మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి, జిల్లెల్ల చిన్నారెడ్డి కుమారుడు జిల్లెల్ల ఆదిత్యరెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా 5000 రూపాయలు, వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్ చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం ఆదుకోవాలి : కేవీపీఎస్



నవతెలంగాణ-మదనాపురం

పీజీ సెట్‌లో అత్యుత్తమ ర్యాంకును సాధించి ఉన్నత చదువుల కోసం ఎదురు చూస్తున్న ఆణిముత్యానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని కేవీపీఎస్ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు తెలిపారు. మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని సుధారాణిని బుధవారం ఘనంగా సత్కరించి మాట్లాడారు. ఇటీవల పీజీ సెట్‌లో రాష్ట్రస్థాయి 70వ ర్యాంకును సుధారాణి సాధించిందన్నారు. తండ్రిని చిన్నతనంలోనే కోల్పోయిన ఆమెను తల్లి ఎన్నో కష్టాలు పడి చదివించిందని గుర్తు చేశారు. గురుకుల కళాశాలలో చదివిన సుధారాణి బీ-ఫార్మసీ శాతవాహన యూనివర్సిటీలో చేసిందని, మాస్టర్ చదువులను అభ్యసించేందుకు ఎంతో ఆసక్తితో ఉందని వెల్లడించారు. నిరుపేదం అడ్డుగా ఉన్నందున ఆమె ఫీజు కట్టుకోలేక దీనస్థితిలో ఉన్నట్లు సూచించారు. కష్టాన్ని నమ్ముకొని చదువుల పట్ల చురుకుగా ఉన్నా సుధారాణికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుని అండగా ఉండాలని వారు కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు కోటకొండ చెన్నయ్య, చిరంజీవి, మాసన్న, ప్రజా నాట్య మండలి జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్ పాల్గొన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై హడావుడి ఎందుకు..?

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్
- 30 నెలలో పూర్తవుతుందని, 90 నెలల అసంపూర్తిగానే..
- ఒక్క పంపుతో ప్రారంభించడం ఏంటి..?



వనపర్తి : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు పూర్తికాకుండానే హడావిడిగా ప్రారంభోత్సవం చేయడం దేనికోసమని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని 2015 జూన్ 15న రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు శంకుస్థాపన చేశారని చెప్పారు. ఆరోజు ప్రాజెక్టు అంచనా విలువ దాదాపు రూ.32,500 కోట్లతో నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుందని తెలిపారు. శంకుస్థాపన సందర్భంగా సీఎం కేసీఆర్ 30 నెలల్లోనే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. కానీ ప్రాజెక్టు పనులు ప్రారంభమై 90 నెలలు దాటిందని అయినా ఇప్పటివరకు 30శాతం పనులు కూడా పూర్తి కాలేదని విమర్శించారు. దేశ చరిత్రలో నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లిస్తామని, ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి నేడు వాటిని తుంగలో తొక్కారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం కాదు కదా.. ఖాళీ అయిన పోస్టులను కూడా భర్తీ చేయలేని స్థితిలో ఈ సర్కారు ఉందని ఎద్దేవ చేశారు. 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు పరిహారం ప్రభుత్వం అందించలేదన్నారు. ఇంటికో ఉద్యోగం హామీ కలగానే మిగిలిందన్నారు. నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెనా, ఉద్దండపూర్, లక్ష్మీదేవిపల్లి ప్రాంతాల్లో ఈ పథకం కింద రిజర్వాయర్లు ఏర్పాటు చేస్తామని సీఎం రూపకల్పన చేశారని గుర్తు చేశారు. కానీ నేడు లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణంలో రిజర్వాయర్ రద్దు చేసినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. నార్లాపూర్, రిజర్వాయర్లు మాత్రమే ప్రస్తుతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన రిజర్వాయర్ పనులు కనీసం 30శాతం పనులు కూడా పూర్తి కాలేదని ఆయన తెలిపారు. ఈ పథకం కింద రిజర్వాయర్ల పరిధిలో ప్రధాన కాలువల పనులు పూర్తి చేయలేదన్నారు. పంట కాలువల పనులు అసంపూర్తిగానే ఉన్నాయన్నారు. ముంపు నిర్వాసితుల సమస్యలు ఈ పరిష్కారం కాలేదని ఎక్కడి ఒక్కడే ఉన్నాయని చెప్పారు. వట్టెం, ఉద్దండపూర్ నిర్వాసితుల ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి పెరిగిన ధరలతో పోలిస్తే రూ.75వేల కోట్ల భారం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పనులు సకాలంలో పూర్తి చేయకపోవడం వల్లే భారం పెరిగిందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ గుర్తింపు ఇస్తామని చెప్పిన ప్రధాని నరేంద్ర మోడీ కూడా హామీని నిలబెట్టుకోలేదని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టేందుకే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఒక్క పంపుతో ప్రారంభించడానికి హడావిడి చేస్తుండడం సిగ్గుచేటన్నారు. ప్రాజెక్టు పరిధిలో 31పంపులతో ప్రాజెక్టును పూర్తి చేయాలని డిజైన్ ఉందన్నారు. ఒకవేళ ఈ పథకాన్ని ప్రస్తుతం ప్రారంభించినా రోజుకు రెండు టీఎంసీల చొప్పున 60 రోజులలో కృష్ణనీటిని ఉపయోగించుకోగలగాలని సూచించారు. రాష్ట్రం వచ్చి దాదాపు తొమ్మిదిన్నర సంవత్సరాలు పూర్తవుతుందని, అయినా రెండు తెలుగు రాష్ట్రాల జలవివాదం పరిష్కారం కాలేదని గుర్తు చేశారు. ప్రాజెక్టు పరిధిలో ఇన్ని రకాల సమస్యలను పెండింగ్లో పెట్టి ప్రభుత్వం హడావిడిగా పథకాన్ని ప్రారంభించడానికి హడావిడి చేయడం సరికాదన్నారు. ప్రాజెక్టు పనులు మొత్తం పూర్తి చేశాకే ప్రభుత్వం పాలమూరు-రంగారెడ్డిని ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో 33లక్షల ఎకరాల సాగుభూమి ఉందన్నారు. కానీ ఇప్పటివరకు పాలక ప్రభుత్వాలు కనీసం 10లక్షల ఎకరాలకు కూడా సాగు నీరు అందివ్వ లేకపోయాయని విమర్శించారు. గతంలో తీసుకొచ్చిన కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ఫేజ్-1, బీమా పేజ్-2 పనులు ఇప్పటికీ 80శాతం మాత్రమే పూర్తయ్యాయన్నారు. గతంలో ప్రారంభించిన ప్రాజెక్టులతో పాటు ప్రస్తుత పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులన్నీ పూర్తిచేశాకే ప్రారంభించాలని కోరారు. దానివల్ల ప్రభుత్వానికి ఆర్థికభారం తగ్గుతుందన్నారు. పెండింగ్ పనులన్నీ వేగవంతంగా పూర్తిచేయాలని కోరారు. ప్రధాన కాలువలకు లైనింగ్ పనులు చేపట్టాలని, పంట కాలువల పనులు కూడా పూర్తిస్థాయిలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని జిల్లా నీటిపారుదల శాఖ అధికారులను సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. రాబోయే కాలంలో రైతాంగ సమస్యల పరిష్కారం కాకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ హెచ్చరించిందని తెలిపారు.

సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలి : సీఐటీయూ



వనపర్తి : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారానికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని ప్రసంగించారు. జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్స్, మినీ టీచర్స్ సెంటర్స్ బంద్ చేసి తమ హక్కుల సాధన కోసం పోరాడుతున్నారని గుర్తు చేశారు. అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌కు 10లక్షలు, హెల్పర్‌కు 5లక్షలు ఇవ్వాలన్నారు. చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడిలపై అధికారులు అనేక రకాల వేధింపులు ఆపాలని అన్నారు. భయభ్రాం తులకు గురి చేశారని, అనేక రకాలుగా భయపెట్టి సంతకాలు కొందరుతో చేయించారన్నారు. అయినా అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు మినీ టీచర్లు ఈ సమ్మెకు వచ్చి విజయవంతం చేసిన అంగన్వాడీలకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి అభినందనలు తెలిపారు. కానీ ప్రభుత్వం నిరంకుశంగా అంగన్వాడీ సెంటర్స్ తాళాలు ఈరోజు పగుల గొట్టారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. మూడో రోజు సమ్మెకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మెగారెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, బీఎస్పీ వనపర్తి అసెంబ్లీ ఇన్చార్జి చేన్న రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష బాల్రెడ్డి, పరమేశ్వర చారి, జేఏసీ నాయకుడు రాజారాం ఆటపాటలతో పాల్గొని మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద, జిల్లా కార్యదర్శి బి.నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి.కవిత, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్.రమేష్, సూర్యవంశం రాము, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు మయూరి, రమాదేవి, సునీత, రాధ, సుమతి, నాగేంద్రమ్మ , భాగ్యలక్ష్మి, అరుణ, జ్యోతి , విజ్జు లతా , విజయభారతి, అలివేల, ఈశ్వరమ్మ , భాగ్యమ్మ పాల్గొన్నారు.

ఆత్మకూర్ : తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్, కనీస వేతనం తదితర డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల సెప్టెంబర్ 11 నుంచి రాష్ట్రంలో నిలవధిక సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల తాళాలు మంగళవారం పగలగొట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నరని, రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్.రమేష్, అంగన్వాడీ జిల్లా నాయకురాలు ఎం.నాగేంద్రమ్మ హెచ్చరించారు. బుధవారం అమరచింత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాధా ,రేణుక, పరిమళ, చంద్రకళ ఉన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలోని లబ్దిదారులకు వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. వనపర్తి నియోజకవర్గం అడ్డాకల్ మండలంలోని పెద్ద మునగల్ చెడ్, కన్మనూర్ గ్రామాలకు చెందిన 6మంది లబ్దిదారులకి వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చేక్కులను మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎక్సైజ్ సిఐ దామోదర్ రెడ్డి, పెద్ద మొనగాల్ చెడ్ ఎంపీటీసీలు రాంచంద్రయ్య, సాగర్, గణేష్, సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, యువ నాయకులు యం.శ్రీధర్ , గ్రామ అధ్యక్షులు సుగురు నరసింహ, ఎన్.నర్సింహ, రాఘవేంద్ర, ఆర్ ఐ ఇశ్మాన్, కమలాకర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



వనపర్తి : ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వనపర్తి లోక్ అదాలత్ డిఫెన్స్ కౌన్సిల్ నెంబర్ జి ఉత్తరయ్య అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో లోకదాలత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ పిల్లలు వాహనాలు నడప రాదని వివరించారు. నిర్దేశిత వయసు ప్రకారం లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని త్రిబుల్ రైడింగ్ చేస్తే చట్ట వ్యతిరేకం అవుతుందని వివరించారు. మైనర్లకు వివాహం చేస్తే చేసిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. బాలలు పనులకు కాకుండా బడికి వెళ్లి ప్రయోజకులు కావాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలతో విద్యా అభ్యసించి స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ నిర్వాహకురాలు ఎం.కవిత, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షులు దేగల కృష్ణయ్య, న్యాయవాది నరేందర్ బాబు, వసతి గృహాల అధికారులు జి.ఎస్.రాజు, సత్యనారాయణ, లోక్ అదాలత్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మనిషి ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలం



వనపర్తి : మనిషి ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలమని జడ్పీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి అన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వారు అన్ని ఆరోగ్య పథకాలను బలహీన వర్గాలకు చేర్చి సమాజంలో ఉన్నటువంటి అంటువ్యాధులను తదితర వ్యాధులను తొలగించి సంపూర్ణ ఆరోగ్య సమాజం నిర్మాణం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే ప్రతీ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య స్థాయిలో మూడవ స్థానంలో ఉందని తెలిపారు. వనపర్తి జిల్లాలో 67శాతం కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగాయన్నారు. ఒకేరోజు వనపర్తి జిల్లాలో 30 కాన్పులు జరగడం అభినందనీయమని తెలిపారు. వనపర్తి జిల్లాల్లో మొత్తం 217 హెల్త్ కేర్ సెంటర్లు ఉన్నాయని, అదేవిధంగా మహిళ క్లినిక్‌లు ఉన్నాయన్నారు. మహిళలు ఆరోగ్యవంతంగా ఉండడం కోసం ప్రతి మంగళవారం ప్రత్యేక సదుపాయాలతో మహిళ క్లినిక్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టీబీ, సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పింస్తున్నామన్నారు. నిక్షయ్ పోషణ యోజనల భాగంగా 616మంది, క్షయ వ్యాధిగ్రస్తులకు 40మంది దాతలు 3696 కిట్స్ అందజేశారన్నారు. ఇందులో భాగంగా 16మంది దాతలను జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్ చేతుల మీదుగా సన్మానించారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో, జిల్లా అధికారులు, వైద్య బృందం పాల్గొన్నారు.

జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



మదనాపురం : హామీల అమలును తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుదామని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలోని శంకరమ్మ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన చేరికల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరు చెప్తూ ప్రజలను నిండా ముంచెత్తుతుందన్నారు. కేవలం ఓట్ల కోసం మభ్యపెడుతూ అధికారం వచ్చాక అందరిని నట్టేట్లో ముంచడం కేసీఆర్ నైజం అన్నారు. దళితబంధు, బీసీ బంధు అంటూ ఉస గొలుపుతున్న పథకాలు మండల నాయకులతో పాటు పార్టీలోని పైరవీ కారులకు మాత్రమే లబ్ది చేకూరుతుందని అసలైన నిరుపేదలను వమ్ము చేయడమే పనిగా పెట్టుకొని అయోమయంలోకి నెట్టేస్తుం డటం చాలా విడ్డూరమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్తుందన్నారు. అనంతరం శంకరమ్మ పేట, తిర్మలాయపల్లెకు చెందిన గ్రామస్తులు దాదాపు 40 మంది జీఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ప్రశాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాజా మైనద్దీన్, యూత్ మండల అధ్యక్షులు మహేష్ కుమార్, పాల్గొన్నారు.

ఓటర్ నమోదుపై రోల్ అబ్జర్వర్ పరిశీలన

వనపర్తి : జిల్లా ఓటర్ నమోదు ప్రక్రియ రోల్ అబ్జర్వర్ భారతి లక్రతి నాయక్ గురువారం వనపర్తి జిల్లాను సందర్శించనున్నట్లు కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రోల్ అబ్జర్వర్ రేపు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ఓటరు నమోదు, ఎస్.ఎస్.ఆర్.2 పై అన్ని పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమావేశం కానున్నారని తెలిపారు. అన్ని పార్టీల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన వలసిందిగా కోరారు.

'మున్సిపాలిటీ అవినీతిపై చర్యలు తీసుకోండి'

వనపర్తి : మున్సిపాలిటీ అవినీతిపై చర్యలు తీసుకోవాలని మాజీ కౌన్సిలర్, అఖిల పక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్‌ను కోరారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చేసిన చర్చపై ఆయన స్పందిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు సేవ చేయవలసిన కౌన్సిల్, అధికారులు నెల నెలా జరిగే సాధారణ సమావేశంలో ప్రజల బాగోగులు చర్చించి ఇక్కడ అభివృద్ధి చేయాలో చర్చించాలన్నారు. అలా కాకుండా మున్సిపాలిటీలో ఎవరెవరు ఎంత తింటున్నారు అంటూ చర్చ చేయడం సిగ్గుచేటని, 64లక్షలు ఒకటనీ, 54లక్షల అవినీతని, స్వయానా కౌన్సిల్ సభ్యులే పేర్కొనడం అవినీతికి పరా కాష్ట అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. ఈ నాలుగు సంవత్సరాలు మున్సిపాలిటీ నుండి చేసిన అవినీతిపై విచారణ జరిపించాలని, లేనిచో ప్రజా ఆగ్రహం తప్పదని, దానిపై అఖిల పక్ష ఐక్యవేదిక పోరాటం చేస్తుందని, వెంటనే కలెక్టర్ కల్పించుకొని మున్సిపాలిటీలో జరిగే అవినీతిపై విచారణ కమిటీ వేయాలన్నారు. ఎంక్వయిరీ వేసి దోషులకు తగిన శిక్ష వేయండన్నారు. ఎవరైనా దీనిపై చర్చించడానికి ముందు కొస్తే, ఎక్కడెక్కడ అవినీతి జరిగిందో చెప్పడానికి మేము ముందుకు వస్తామని, తప్పకుండా నిరూపిస్తామన్నారు. ప్రజల ట్యాక్స్‌ల ద్వారా వచ్చే డబ్బులను ఇలా అవినీతి పై బుక్కడం నేరమేనని దీనిని విచారించి శిక్షించడం జిల్లా కలెక్టర్ బాధ్యతని చెప్పారు. టీ.పి.ఓను సరెండర్ చేయడం కూడా సభబేనని, టౌన్ ప్లానింగ్ అవినీతి కూడా పరాకాష్టకు చేరుకుందన్నారు. ఎక్కడ కట్టడాలు జరిగితే అక్కడ డబ్బులు వసూలు చేయడమే తప్ప, అక్రమ కట్టడాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కనుక వెంటనే టీ.పి.ఓ ను కూడా సరెండర్ చేయవలసిందిగా కలెక్టర్‌ను అఖిల పక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు.

కొట్టం వంశీదర్ రెడ్డికు కలెక్టర్ అభినందన

మదనాపురం : కొత్తకోట, మదనాపురం ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ కొట్టం వంశీధర్ రెడ్డిని వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రవిశంకర్ బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అభినందించారు. కొత్తకోట మండలంలోని 30మంది టిబి రోగులకు ఒక సంవత్సరం పాటు ప్రతినెలా పోషకాహార కిట్లను స్వంత ఖర్చులతో అందజేస్తూ అండగా నిలబడ్డారని జిల్లా కలెక్టర్ కొనియాడినట్లు ఎంపీపీ జన్ను పద్మావతమ్మ తెలిపారు. కేంద్రం ప్రభుత్వం హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండియా తరుపున వంశీదర్ రెడ్డికి పురస్కారం అందించి సత్కరించారన్నారు.

కొన్నూర్ గ్రామానికి కలెక్టర్ నిధులు

మదనాపురం : మండలంలోని కొన్నూర్ గ్రామం ఉత్తమ గ్రామ పంచాయతీగా కొన్ని నెలల ముందు ఎంపికైనట్లు ఎంపీడీఓ నాగేందర్ తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సర్పంచ్ జగన్‌తో పాటు పంచాయతి కార్యదర్శి రాజ కుమారిని బుధవారం జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, ఎంపీపీ జన్ను పద్మావతమ్మతో కలిసి సత్కరించి పురస్కారాలతో అభినందించారన్నారు. పారిశుధ్య లోపం లేకుండా గ్రామాల్లోని అన్ని వీదులు శుభ్రంగా ఉంటూ ప్రభుత్వ పథకాల అమలు, జీవన ఉపాదుల పెంపు, సాంఘిక భద్రత గల పంచాయతి, పచ్చదనం, స్వయం సమృద్ధి సుపరిపాలనతో కూడిన కొన్నూర్ గ్రామానికి ఉత్తమ పురస్కారం రావడం హర్షణీయమన్నారు. అదేవిదంగా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ స్వంత నిధులు లక్ష రూపాయలను ఉత్తమ గ్రామ పంచాయతిగా కొన్నూర్ ఏర్పడినందుకు అభివృద్ధి పనులకై కేటాయించారని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో హెల్త్ డిపార్ట్ మెంట్

వనపర్తి రూరల్ : ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ఢిల్లీలో బుధవారం ఆరంభించారు. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి ఆరోగ్యశాఖ మన్ సుఖల్ పాల్గొన్నారు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, హెల్త్ మినిస్టర్, మెడికల్ హెల్త్ డిపార్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అధికారి రవిశంకర్ డాక్టర్ రామచందర్ రావు, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆయుష్మాన్ భవ కార్డు ప్రతి ఒక్కరికి అందజేస్తారన్నారు. గ్రామాలలో మరియు సబ్ సెంటర్లు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ క్యాంపులు నిర్వహిస్తారని గ్రామాలలో వార్డులలో ఆయుష్మాన్ సభ పెట్టి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఈ వీడియో కాన్ఫరెన్స్ తెలిపారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మానిటరింగ్ చేస్తారని తెలిపారు.

ఉదారంగా విరాళం..



రేవల్లి : మండలం నాగపూర్ గ్రామంలో ఈ నెల 9న దొడ్డి భూషమ్మ మరణించారు. అదేవిధం గా రేముద్దుల పెంటయ్య ఈనెల 11న చనిపోయారు. ఇది తెలుసు కున్న తోడి మేఘారెడ్డి వారి కుటుం బ సభ్యులకు, ఐదు వేల రూపాయ లను ఆర్థిక సహాయం అందించారు. ఈ విధంగా, మేఘా రెడ్డి విషయా న్ని తెలుసుకున్న వెంటనే, ఆర్థిక సాయం చేసినందుకు వారి కుటుంబ సభ్యులు తోడి మేఘరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్ కర్నూల్
గురువారం | సెప్టెంబర్ 14, 2023 | www.navatelangana.com



కనీస వేతనం చెల్లించాలి : సీఐటీయూ

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులకు రావాల్సిన ఏరియర్స్ కూడా చెల్లించకుండా సంవత్సర కాలంగా కార్మికులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సక్రమంగా అమలు చేయకుండా తప్పుల పేరుతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని రావలసిన పీఎఫ్, ఈఎస్ఐ కూడా సరిగా చెల్లించడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కార్మికుల కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గీత, మున్సిపల్ కార్మికులు కురుమయ్య, ఎల్లయ్య, వెంకటయ్య, కృష్ణయ్య, బాలయ్య, రామస్వామి, హుస్సేన్, బాలయ్య, బంగారయ్య, భూదేవి, లక్ష్మీ, ఎల్లమ్మ కృష్ణమ్మ అలివేలమ్మ పాల్గొన్నారు.

ఆలయన నిర్మాణ పనులు ప్రారంభం

తెలకపల్లి : ఆధ్యాత్మికత వల్లే గ్రామాలలో సహకార, శాంతియుత జీవనం ఏర్పడుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జంగమోనిపల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడి నిర్మాణానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దనరెడ్డి మంజూరు చేసిన రూ.5లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో దేవాలయ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఎల్లమ్మ గుడి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి గ్రామ సర్పంచ్, ప్రజల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొట్టే అమృత రాంచంద్రయ్య, ఉప సర్పంచ్ కొట్టే బలరామ్, సింగిల్ విండో డైరెక్టర్ జంపల్లి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ మోగుతాలా లింగమయ్య, బీఆర్ఎస్ నాయకులు కొట్టే బలరామ్, కడారి బాలస్వామి, కొట్టే తిరుపతయ్య, మల్లేష్, రాజు, బాలు, శ్రీను, లక్ష్మయ్య, ఆంజనేయులు, మల్లేష్, చంద్రయ్య, బాలలింగం, లిగవయ్య, నరేందర్ గౌడ్, కృష్ణయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

లెక్చరర్లకు సాధారణ బదిలీలు కల్పించాలి



వంగూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి గత ఆరు సంవత్సరాల నుండి సాధారణ బదిలీలు లేక ఒకే కళాశాలలో పనిచేస్తూనమంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ కుటుంబాలకు దూరంగా ఉంటూ మానసికంగా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని, కావున వెంటనే సాధారణ బదిలీలు చేపట్టాలని కోరుతూ నాగర్‌కర్నూలు జిల్లా 475 సంగం వారికి వెంటనే సాధారణ బదిలీలు చేపట్టాలని, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.రాములు ఆదేశాల మేరకు కళాశాల లెక్చరర్లు పి.వీరయ్య, బి.తిరుపతయ్య, జి.సునీతలు వంగూరు కళాశాల ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం అందజేశారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ



కోడేరు : మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన వెంకటస్వామి మంగళవారం గుండె పోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం వారు కోడేరు గ్రామానికి చెందిన తిక్కయ్య కుటుంబం సందర్శించి అనారోగ్యంతో బాధపడుతున్న తిక్కయ్యను పరామర్శించారు.

సింహ గర్జన సభ కరపత్రం విడుదల

వంగూరు : నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలో ఈనెల 15న మాల మహానాడు సింహ గర్జన సభ విజయవంతం చేయాలని జిల్లా కన్వీనర్ మబ్బు మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ రిజర్వేషన్ శాతం 25శాతం పెంచాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ అని చిచ్చు పెడుతున్న సందర్భంలో ఎస్సీ వర్గీకరణ అంశం మీద పార్టీలు సపోర్ట్ చేస్తే సహించేది లేదని అన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పుల్లయ్య, గోవా చంద్రయ్య, కాసీం, దొడ్డి బాలస్వామి పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి



ఉప్పునుంతల : మండల కేంద్రంలోని కొత్త యశోద ఫంక్షన్ హాల్‌లో బుధవారం మండల అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి ఆధ్వర్యంలో బూత్‌స్థాయి ఎలక్షన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రటరి పీవీ.మోహన్, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్, విజయభేరీ అసెంబ్లీ ఇంచార్జి యెన్నం జంగంరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.వంశీకృష్ణ హాజరై మాట్లాడారు. రాబోయే ఎలక్షన్‌లో బూత్ స్థాయి కమిటీలు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా గడపగడప తిరుగుతూ కాంగ్రెస్ చేసిన కార్యక్రమాలను, చేయబోయే పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. సెప్టెంబర్ 17న జరగబోయే విజయభేరి గర్జన సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మర్రిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దాదాపు 20మంది మండల అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చేరినా వారిలో వడ్డే బక్కయ్య, వడ్డే దామోదర్, వసుపు శ్రీను, భూమిపగ ఈశ్వరయ్య, మిద్దె మశయ్య, కావాలి శేఖర్, కావాలి భాస్కర్, నాగటి చిన్నయ్య, కావాలి తిరుపతయ్య, పశువుల బచ్చయ్య, కోదాడ బచ్చలు ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ, ఐఎన్‌టీయూసీ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆదివాసి అధికార రాష్ట్ర మచ్ జాతీయ ప్రతినిధిగా అశోక్

కొల్లాపూర్ : ఆదివాసి అధికార రాష్ట్ర మంచ్ జాతీయ ప్రతినిధిగా తెలంగాణ గిరిజన సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్.అశోక్ నాయక్ కొల్లాపూర్ ఆదివాసి అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రంలో నమ్మక్కల్ జిల్లా కేంద్రంలో ఈ మహాసభలు ఈ నెల 19 నుంచి 21 వరకు నిర్వహిస్తున్నారు. ఈ మహాసభకు జాతీయ ప్రతినిధిగా నాగర్‌కర్నూలు జిల్లా అధ్యక్షులు సభావాత్ అశోక్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ ప్రాంత గిరిజనులతో తండ తండాల్లో పోడు భూముల పట్టాల సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈ ప్రాంత గిరిజనులతో సదస్సులు ఏర్పాటు చేసి ఆర్డీవో, ఎంఆర్‌ఓ కార్యాలయాల ముందు ధర్నాలు, ఈ ప్రాంత గిరిజనతో చైతన్య వచ్చే విధంగా పోడు భూముల పట్టాలు ఇచ్చేవరకు పోరాటం చేశారు. పోడు భూముల ఉద్యమంలో పని చేస్తూ గిరిజనుల తండాలలో సమైక్య పోరాటాలు నిర్వహించి ప్రభుత్వంపై ఎప్పటికప్పుడు ఒత్తిడి తెస్తూ పోడు భూములు పట్టాలు ఇచ్చేవరకు పోరాటం చేశారు. నిరంతర ప్రజా సమస్యలపై పోరాటం చేశారు. జాతీయ ప్రతినిధిగా అవకాశం కల్పించినందుకు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి : సీఐటీయూ



కల్వకుర్తి : ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 25 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ మేరకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాంకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఆశ వర్కర్లు సమ్మె చేసిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చలేదని అందుకే మరోసారి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

- రిటైర్ బెనిఫిట్స్ పెంచాలి గ్రాటిటీ చెల్లించాలి
- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు కందికొండ గీత

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి వారికి కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని, ప్రభుత్వ సమ్మె పేరుతో బెదిరింపులు మానుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం నాగర్‌కర్నూల్ పాత కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీలు టెంటు వేసుకొని నిరవధికసమ్మె నిర్వహించారు. సమ్మెకు సంఘీభావంగా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని, అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించి, రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచి, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిటి చెల్లించి, పని భారం తగ్గించాలని సుదీర్ఘకాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం తాతకాలికంగా కొద్ది మేర వేతనాలు పెంచి, రిటర్మెంట్ బెనిఫిట్స్ తూతూ మంత్రంగా చెల్లించడం అంగన్వాడీలను మోసం చేయడమేనని ఆమె విమర్శించారు. అదేవిధంగా టీచర్లకు రూ.10లక్షలు, హెల్పర్లకు రూ.5లక్షలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా గుర్తించాలని, ఇతర డిమాండ్స్ అన్నింటిని పరిష్కరించాలని గతంలో అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తక్కువ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల పనులు చేస్తూ అంగన్వాడీలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. మరొకవైపు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి అంగన్వాడీ సెంటర్లలో మూసివేసే దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 100శాతం నిధులు కేటాయిస్తే ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్వాడి వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదీల రామయ్య, అంగన్వాడీ జిల్లా నాయకురాలు వెంకటమ్మ, అంజనమ్మ, జయమ్మ,





కౌసల్య, సుగుణ, అనురాధ, కృష్ణవేణి, భాగ్యమ్మ, అలివేల, జయమ్మ పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ మట్టి ఖర్చులకు టీచర్లకు రూ.20వేలు, ఆయాలకు రూ.10వేలు అని సర్క్యులర్ జారీ చేయడం కన్నా, కనీస వేతనం పెంచుతూ సర్క్యులర్, జీవోలు జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం అచ్చంపేట పట్టణంలోని ఎంపీడీవో ఆఫీసు ఆవరణలో బల్మూరు, అచ్చంపేట ప్రాజెక్టుకు సంబంధించిన అంగన్వాడీ టీచర్లు, ఆయాల మూడో రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు నాయకురాలు భారతి, చంద్రకళ, పద్మ, మంజుల, శాంతమ్మ, శ్రీదేవి, వరలక్ష్మి, అలివేల, కవిత, భాగ్యమ్మ, పుష్పలత, సృజన, అంగన్వాడి ఆయాలు, టీచర్లు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి, అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మూడవరోజు బుధవారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో అంగన్వాడి వర్కర్లు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సువర్ణ అంజలి శ్రీదేవి భారతి లక్ష్మీ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని నాగర్‌కర్నూల్ జిల్లా అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతమ్మ అన్నారు. బుధవారం తమ సమస్యలను పరిష్కరించి కనీస వేతనం రూ.26వేల చెల్లించాలని కోరుతూ మండల కేంద్రంలోని మండల కార్యాలయ ప్రాంగణంలో అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన నిరసన ధర్నా 3వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి అశోక్, అంగన్వాడీ యూనియన్ నాగర్‌కర్నూల్ ప్రాజెక్ట్ కార్యదర్శి డి.చంద్రకళ, జహీరా బేగం, సుకన్య, అలివేల, సువర్ణ, మైబమ్మ, రాములమ్మ అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

కోడేరు : అంగన్వాడి ఉద్యోగులకు సరైన న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో మూడవరోజు నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

వంగూరు : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కానుగుల వెంకటయ్య అన్నారు. బుధవారం దీర్ఘకాలికంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణంలో మూడవరోజు అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాలస్వామి, అంగన్వాడీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు అనసూయ, మండల ప్రధాన కార్యదర్శి శిరీష, మండల నాయకురాలు నిర్మల, సుచరిత, లక్ష్మమ్మ, అలివేల, ఉమారాణి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని అంగన్వాడీ టీచర్లు మద్దతుగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆర్.శీను సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యపాక హనుమంతు, సీపీఐ(ఎం) నాయకులు సుధాకర్, రిజా బేగం, నాగలక్ష్మి, చంద్రకళ, కళావతి పాల్గొన్నారు.

కల్వకుర్తి : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు అంగన్వాడి ఉద్యోగులు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, అంగన్వాడి యూనియన్ నాయకురాలు జయమ్మ, జానకమ్మ, శోభావతి, తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అంగన్వాడి కొల్లాపూర్ ప్రాజెక్ట్ కార్యదర్శి కే నీరజ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం అంగన్వాడీల సమ్మె మూడో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు లక్ష్మి, చెన్నమ్మ షహీన్ బేగం, నిర్మల, ఈశ్వరమ్మ, చిట్టెమ్మ, శాంత, సుశీల, ఆయాలు పాల్గొన్నారు.

ధనిక రాష్ట్రంలో అంగన్వాడీలకు జీతాలు ఎందుకు పెంచలేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పెంట్లవెల్లి అంబేద్కర్ చౌరస్తాలో అంగన్వాడీలు నిరవధిక సమ్మె మూడవ రోజు చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీల సెక్టార్ కార్యదర్శి రమాదేవి, పుష్ప, సువర్ణ, వెంకటమ్మ, గోవిందమ్మ, కృష్ణవేణి, వరలక్ష్మి, టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని అంగన్వాడి మండల వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నిర్మల ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని బస్ షెల్టర్ ముందు అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో సాయిలీల, జ్యోతి, అలివేల, తయ్యబా, మౌనిక, సులోచన, కృష్ణవేణి, గీత, మాధవి, చంద్రకళ, భారతి, జ్యోతిలక్ష్మి, అంజనమ్మ, ఖాజాబీ, రేవతి, విద్యావతి పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి పథకం దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే

- కళ్యాణ లక్ష్మీ పథకం నిరుపేదలకు వరం..
- మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

కందనూలు : కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకం దేశానికే ఆదర్శమని, మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరంతరం కొనసాగిస్తున్న కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకంలో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు సంబంధించి మొత్తం 96మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దంపతులు అందజేశారు. అలాగే 106 మంది లబ్దిదారులకు రూ.66లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకానీ శ్రీనివాస్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం దేశానికి ఆదర్శమని, మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈరోజు మొత్తం 96మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు, 106మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మీ పథకంతో పేదింటి ఆడబిడ్డల పెండ్లికి రూ.1,00,116 ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం కొత్త కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ఉపయోగించుకుని మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలన్నారు. మహిళల రక్షణ కోసము షీ టీమ్, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య కోసం



ఆరోగ్య లక్ష్మి పథకం, బాలింతలు, చిన్నారుల కోసం కేసీఆర్ కీట్స్, న్యూట్రిషన్ కిట్స్ లాంటి పథకాలను ప్రవేశ పెట్టారని ఆయన గుర్తు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వకుండానే ప్రారంభమెలా..?

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- జీల్దార్ తిప్ప చెరువుకు నీరందించకపోతే సీఎం పర్యటనను అడ్డుకుంటాం
- కొల్లాపూర్‌లో ప్రతి గ్రామానికి సాగు, తాగునీరు అందించాలి
- భూములు కోల్పోయిన రైతగానికి పరిహారం ఇవ్వాలి

కొల్లాపూర్ : పరిహారం ఇవ్వకుండానే ప్రారంభమెలా చేస్తారని సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. బుధవారం కొల్లాపూర్ మండలంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గంలో నేటికీ అనేక గ్రామాలలో సాగు, తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఇక్కడి ప్రజలకు ఇబ్బందులు తీర్చకుండా ఇతర ప్రాంతాలకు తాగు, సాగునీటిని అందిస్తామని హడావుడిగా ఎన్నికల కోసమే ప్రారంభాలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు, ఎంజీఎల్ఐ ప్రాజెక్టు అతి దగ్గరలో ఉన్న స్థానికంగా ముక్కిడి గుండం, మొల్ల చింతలపల్లి సరిహద్దుల్లో ఉన్న జీల్దార్ తిప్ప చెరువుకు సాగునీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక గ్రామాల్లో సాగునీరు లేక రైతులు భూములను సాగు చేసుకోలేక భూముల్ని వదిలేసి వలస పోతున్నంటి నేపథ్యం ఇంకా గ్రామాల్లో ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ముందుగా సాగు, తాగునీరు ఇచ్చి ఇతర ప్రాంతాలకు ఇవ్వాలన్నారు. ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ఇంకా చాలామందికి నష్టపరిహారం ఇవ్వాలి. ఈ ప్రాంతంలో



మూడు ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారంతో పాటు పునరావాసం కల్పించాలి. కానీ ఏ ఒక్క కుటుంబానికి కూడా ఈ లబ్ది పొందలేదన్నారు. సీఎం కేసీఆర్ పర్యటన కన్నా ముందు బాధిత రైతులను ఆదుకోవాలని, ఆ తర్వాతనే సీఎం పర్యటన నిర్వహించాలని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. కొల్లాపూర్ పట్టణంతో పాటు అనేక గ్రామాలలో ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూములను పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. కొల్లాపూర్ సంస్థాన అసదుపూర్ భూములు గత 40 సంవత్సరాల నుంచి చెంచులు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు సాగు చేస్తున్న వారికి హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈప్రాంత అభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు. లేనియెడల వారి పర్యటనను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి.శివ వర్మ, మండల కమిటీ సభ్యులు ఎం.భాస్కర్ నాయక్, ఎండి.సలీం, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పాలమూరు ప్రాజెక్టు ప్రారంభంతో పాలమూరు కరువు గోస తీరనుంది : మంత్రి



కొల్లాపూర్ : పాలమూరు ప్రాజెక్టు ప్రారంభంతో పాలమూరు కరువు గోస తీరనుందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, కొల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నార్లపూర్ వద్ద పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లను బుధవారం ఆయన కొల్లాపూర్ సమీపంలోని సింగోటం చౌరస్తా వద్ద జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఉన్న వివాదాలు సమసిపోయిన తర్వాత గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు వచ్చిన వెంటనే యుద్ధ ప్రాతిపదికన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభానికి చర్యలు చేపట్టామన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు పాలమూరు-రంగారెడ్డి ద్వారా ఈ సంవత్సరం డిసెంబర్ లోగా సాగునీరు ఇస్తామని చెప్పిన మాట ప్రకారం అంతకు ముందుగానే మొదటి పంపు ద్వారా సాగునీరు అందిస్తున్నారన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభం తర్వాత కృష్ణమ్మ జలాలను కలశాలతో తీసుకువెళ్లి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని గ్రామాలలో దేవాలయాలలో పూజలు నిర్వహించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరానున్నారన్నారు. అంతేగాక అన్ని చెరువులలో పాలమూరు-రంగారెడ్డి జలాలను చల్లనున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్న బహిరంగ సభకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బహిరంగ సభ ఆవరణలో చేస్తున్న ఏర్పాట్లు వేగవంతం చేయాలని, ముఖ్యంగా పండాల్స్, భూమి చదును, సీటింగ్ తదితర అన్నిటిని సత్వరమే పూర్తిచేయాలన్నారు. అంతేకాక బహిరంగ సభకు వచ్చే వాహనాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు పార్కింగ్‌లో చదును చేయడం, వాహనాలవరుస క్రమంలో ఏర్పాట్లు చూడాలన్నారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, కలెక్టర్ పి.ఉదయకుమార్, ఎస్పీ కె.మనోహర్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ శాంతి కుమారి, డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్, ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి వెంట ఉన్నారు.



'ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం'

తెలకపల్లి : ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 50మంది వివిధ పార్టీలకు చెందిన నేతలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో మౌలిక వసతుల కల్పన ఏర్పాటు చేయబడి పల్లెలు సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను అందిపుచ్చుకొని తమ వంతు తోడ్పాటును ప్రభుత్వానికి అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరావు హనుమంత రావు, మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ ఆర్.రమేష్, సర్పంచ్ సుల్తాన్, క్లస్టర్ ఇంచార్జ్ రమేష్, గ్రామ అధ్యక్షులు అంజి, నాయకులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తెలకపల్లి : మండల పరిధిలోని గట్టునెల్లికుదురు గ్రామానికి చెందిన మాధగోని భారతమ్మకు బుధవారం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.1లక్ష 116 కల్యాణ లక్ష్మి చెక్కును ఎమ్మెల్యే అందజేసినట్లు సర్పంచ్ సుగుణ బాబుగౌడ్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన చాకలి శాంతమ్మ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.20వేల చెక్కును ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు అందజేసినట్లు గ్రామ సర్పంచ్ బుధవారం తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు పాల్గొన్నారు.

డిగ్రీలో చేరాలనుకునే వారికి చివరి అవకాశం

కందనూలు : డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లకు చివరి అవకాశంగా మరోసారి అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం గడువు పొడిగించింది. ఇంటర్, ఐటీఐ, ఎదేని రెండేళ్ళ డిప్లొమా కోర్సు పూర్తి చేసిన వారు డిగ్రీ అడ్మిషన్ పొందుటకు సెప్టెంబర్ 30 వరకు గడువు పొడగించబడిందని నాగర్‌కర్నూల్ అంబేద్కర్ స్టడి సెంటర్ సమన్వయకర్త వర్మాల శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అవకాశాన్ని యువతీ యువకులు, గృహిణులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకుని ఇంటినుండే చదివి డిగ్రీ విద్యను పూర్తిచేయవచ్చన్నారు. ప్రస్తుత కాలంలో డిగ్రీ విద్య చాలా అవసరం అని అంబేద్కర్ సార్వత్రిక విద్య రెగ్యూలర్ డిగ్రీ విద్యతో సమానమని తెలిపారు. మరింత సమాచారం కోసం 7382929779 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



జోగులాంబ గద్వాల : హైదరాబాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బుధవారం గద్వాల టౌన్ రాతి బుర్జుకు చెందిన పుష్పకు బుధవారం ఎల్‌ఓసీ లెటర్‌ను అందజేశారు. మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. - కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ విగ్రహాల ఏర్పాటుకు..

అనుమ తప్పనిసరి : ఎస్పీ సృజన



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగుళాంబ గద్వాల జిల్లాలో గణేష్ విగ్రహ మండప నిర్వాహకులు మండపం ఏర్పాటుకు తప్పని సరిగా పోలీస్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్పీ కె. సృజన పేర్కొన్నారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా మండపాల నిర్వాహకులు పాటిం చాల్సిన నియమ, నిబంధనల పై ఒక ప్రకటన విడుదల చేశారు. సంస్కృతీ, సాంప్ర దాయాలకు నిలయమైన పండుగలను ప్రశాంతంగా నిర్వహిం చుకునే కలిసికట్టుతనం మన జిల్లా ప్రజల సొంతమని, రానున్న వినాయక చవితి ఉత్సవాలను నిర్విఘ్నంగా జరుపుకోవడంలో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు మీ పోలీసులకు సహకరించాలని ఎస్పీ ప్రజలకు సూచించారు. ఈ సంవత్సరం వినాయక చవితి ఈ నెల18 నుంచి విగ్రహల ప్రతిష్ఠాపనతో ప్రారంభమై 28న నిమజ్జనంతో ముగుస్తుందని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా శాంతి భద్రతలు ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వినాయకుని విగ్రహ మండప నిర్వాహకులు తమ తమ వినాయక మండలి కార్యనిర్వాహక బృందం వివరాలు కింద తెలుపబడిన వెబ్ సైట్ లింక్ ను ఉపయోగించి ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.https:// policeportal.tspolice. gov.in/ index. htm ఈ ఆన్లైన్ నందు నమోదు ప్రక్రియను ఈ నెల 18 లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇట్టి విషయం లో జిల్లా లోని అన్నీ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది ఆన్లైన్ నమోదు ప్రక్రియలో మీకు సహకరించేందుకు అన్నీ ఏర్పాట్లు చేశారని తెలిపారు. తమ తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ సిబ్బంది సహాయ సహకారాలతో వినాయక మండపాల కార్యనిర్వాహక బృందం వివరాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు.

గట్టు : పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకునే కలిసికట్టుతనం మన గట్టు మండల ప్రజల సొంతమని, రానున్న వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవడంలో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు పోలీసులకు సహకరించాలని ఎస్సై నందికర్ ప్రజలకు సూచించారు. రాబోయే వినాయక చవితి సందర్భంగా మండపాల నిర్వాహకులు పాటించాల్సిన నియమ,నిబంధనలపై ప్రకటన విడుదల చేశారు. వినాయక విగ్రహ మండప నిర్వాహకులు తమ తమ వివరాలను కింద తెలిపిన వెబ్సైట్ లింక్ ను ఉపయోగించి ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. https://policeportal. tspolice. gov.in/index.htm ఈ ఆన్లైన్ నమోదు ప్రక్రియను ఈ నెల 18లోపు పూర్తి చేసుకోవాలని సూచించారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద



జోగులాంబ గద్వాల : అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలని, రేషన్‌షాపుల ద్వారా తెల్లకార్డు గలిగిన వారందరికీ 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద డిమాండ్ చేశారు.బుధవారం మహిళా సంఘం ఆధ్వర్యంలో పౌరసరఫరాల కార్యాలయంలో డీఎస్ఓ రేవతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక నాలుగు సంవత్సరాలైనా చాలామంది జిల్లాలో అర్హులందరూ రేషన్ కార్డు కోసం వేల మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే కొత్తగా పెళ్లైయిన వారు రేషన్ కార్డులలో పేర్లు లేక ప్రభుత్వ పథకాలకు అనార్హులుగా ప్రభుత్వం ప్రకటిస్తుందన్నారు. అలాగే వారి పిల్లలు పేర్లు లేకపోవడంతో చదువులకు స్కూళ్లు, కాలేజీలలో అడ్మిషన్ పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో రేషన్ కార్డుల పేర్లు లేకపోవడంతో వారికి పథకం వర్తించదని ప్రభుత్వం చెబుతుందని, వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణమే దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు అందించడంతో పాటు , 14 రకాల సరుకులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు రేవతి సలోమి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.


విజయభేరి పోస్టర్ల ఆవిష్కరణ



జోగులాంబ గద్వాల : తెలంగాణను ప్రసాధించిన సోనియా గాంధీ రాక కోసం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయభేరి సభను ఈ నెల 17 న మహేశ్వరం నియోజక వర్గంలో ని తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో వేలాది మంది ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాంగ్రెస్ పార్టీ కార్యాకర్తలు,అభిమానులు, పెద్ద మొత్తంలో హాజరై సభను దిగ్విజయంగా విజయవంతం చేయలని డా.కురువ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం విజయభేరి పోస్టర్ల ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అభివృధి శూన్యమని, నీళ్లు , నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ ప్రజానికాన్ని నిలువునా ముంచేసి, తీరని ద్రోహం చేశారని, తెలంగాణ అంటే ఓకే కుటుంబం అనట్టు వ్యవహరిస్తూ, మరల తెలంగాణ ప్రజలను మోసం చేయడానికి సిద్ధం అవుతున్నారని అన్నారు. వారికి తగిన బుద్ధి చెప్పేలా...! ఈ నెల 17 న జరగ బోయే విజయభేరి సభను విజయవంతం చేసి తల్లి సోనియాగాంధీకి కానుక ఇద్దామని తెలంగాణ ప్రజానికానికి, కాంగ్రెస్ అభిమానులకు, శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ , జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ చైర్మన్ సరితా తిరుపతయ్య, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇషాక్, శంకర్, జమాల్, నల్లా రెడ్డి, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

- పార్టీలోకి ఆహ్వానించిన తాలూకా కో ఆర్డినేటర్ జెడ్పీ చైర్ పర్సన్ సరిత



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో ధరూర్ మండలంలోని దోర్నాల గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు 50 మంది కాంగ్రెస్ పార్టీ నాయకుడు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జెడ్పి చైర్ పర్సన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.. పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ గోవింద్, బద్రీ, తిప్పన్న, ఈశ్వరన్న, కృష్ణ, చంద్రశేఖర్, నల్లన్న, బతుకన్న, కర్రెన్న, నర్సన్న, విశ్వనాథ్ తదితరులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గట్టు కృష్ణమూర్తి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, వెంకటస్వామి గౌడ్ ఉన్నారు.

ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఈ నెల 16న నార్లాపూర్ వద్ద ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రారంభిస్తున్నరని, జిల్లా నుంచి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేసేలా ఎంపీడీవోలు, ఎంపీఓ లు, మున్సిపల్ కమిషనర్లు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. బుధవారంకలెక్టర్ కాన్ఫరెన్సు హాల్ నుంచి ఎంపీడీవోలతో జరిగిన వీడియో కాన్ఫరెన్సో కలెక్టర్ మాట్లాడుతూ నార్లాపూర్ వద్ద ముఖ్యమంత్రి పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఈనెల 16 ప్రారంభి స్తున్నందున జిల్లాలోని అన్ని మండలాల గ్రామపం చాయతీలో నుంచి రైతులను బస్సులలో తరలించాలని సూచించారు. గద్వాల నియోజకవర్గానికి 100, అలంపూర్ నియోజక వర్గానికి 100 బస్సులను కేటాయించడం జరిగిందని ,ఒక్కో బస్సులో 50 మంది చొప్పున రైతులను 16న ఉదయం 11 గంటలకువరకు నార్లాపూర్ చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలంపూర్ నియోజక వర్గానికి వెంకట్ రెడ్డి డీఎల్పీఓ, గద్వాల నియోజక వర్గానికి జిల్లా డీపీఓ శ్యాంసుందర్ బాధ్యత తీసుకొని రైతులను తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బస్సు లో బయలు దేరే రైతులకు స్నాక్స్, భోజన సదుపాయం , తాగునీటి సౌకర్యం కల్పించి సమావేశం ముగిసిన అనం తరం వారి స్వస్థలాలకు క్షేమంగా చేర్చేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు డ్రైవర్ పేరు సెల్ నెంబర్ తో పాటు బస్సులో కో ఆర్డినే టర్‌గా పంచాయతీ సెక్రటరీలను ఏర్పాటు చేసి వారి పేర్లు, ఫోన్ నెంబర్‌లు పూర్తి వివరాలు కార్యాలయానికి పంపాలన్నారు. ఎమ్మెల్యే ద్వారా లిస్టు తీసుకొని ఏ గ్రామా నికి ఏ బస్సు ఏ సమయానికి చేరుతుందో గ్రామ పంచా యతీ కార్యదర్శులకు తెలుపాలన్నారు. అనంతరం ఆసరా పింఛన్లపై మాట్లాడుతూ ఎవరైనా మరణించిన పింఛన్దా రులు ఉంటే వారిని గుర్తించి తొలగించాలన్నారు. అసలైన లబ్దిదారులకే ఆసరా ఫించన్ అందేలా చర్యలు తీసుకో వాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ నెల 19న ఓటర్ జాబితా మార్పులు చేర్పులు చివరి తేదీ ఉన్నందున మరణించిన ఓటర్ల ధ్రువీకరణ పత్రము తీసుకుని వాటిని తొలగించాలన్నారు. ఓటర్ జాబితా పూర్తిస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకోవాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ చౌహాన్, డిఆర్డిఏ ఉమాదేవి, డీపీఓ శ్యాంసుందర్, ముసాయిదా బేగం , ఆర్‌టీసీ మేనేజర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- జిల్లా కార్యదర్శి ఎమేలమ్మ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్ల, ఆయాల నిరవధిక సమ్మె బుధవారం మూడవ రోజులో భాగంగా గద్వాల పట్టణ కేంద్రంలో ప్రారంభమైంది. ఈ సమ్మెను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి ఎమేలమ్మ మాట్లాడుతూ గతంలో పోరాటాలు చేసిన సందర్భంగా మంత్రి చర్చలుకు పిలిచి సమస్యలు నా దృష్టికి తీసుకురండి కచ్చితంగా నేను పరిష్కారం చేస్తామని చెప్పి ఆ రకంగా సంఘాలతో చర్చలు జరిపి డిమాండ్లని అంగీకరించి పరిష్కారం చేస్తామని చెప్పి నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్లడం జరిగిందని తెలిపారు. దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.26 వేలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్లకు పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ చెల్లించాలని కోరారు. రిటైర్మెంట్ అయినా టీచర్ , ఆయాకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. టీఏడీఏలు, డ్రెస్ అలవెన్స్, ఇంటి అద్దెలు సకాలంలో చెల్లించాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు కేశవరావు , కార్యదర్శి రాంప్రసాద్ రెడ్డి ,శాంత కుమార్, మండల రవి తిరుమల్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి, వివి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

- సీడీపీఓ కమలాదేవి



మల్దకల్ : మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ టీచర్లు మంగళవారం సామూహిక సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమానికి సీడీపీఓ కమలాదేవి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోషణ మాసం సందర్భంగా ప్రతి అంగన్వాడీ కేంద్రాల లో సామాజిక కార్యక్ర మాలు నిర్వహించాలని, లబ్ధిదారులందరికీ మంచి పోషకా హారం ,చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. గర్భిణులకు పోషకా హారం, పరిశుభ్రత, విశ్రాంతి తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొ న్నారు. అలాగే పిల్లలకు, చంటిబిడ్డల తల్లులు ఇలా ంటి అవగాహన కార్యక్రమాలలో పాల్గొని మంచి విషయాలు తెలుసుకుని పాటించాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ టీచర్ గృహ సందర్శనలు తప్పని సరిగా చేయాలని, గృహ సందర్శనలు చేయడం ద్వారా లబ్ధిదారుల అసలైన అవసరాలు ఏమిటి.. వారు ఎలాంటి సేవలను పొందలేక పోతున్నారని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్స్ విధిగా గృహ సందర్శనలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క రూ పరిశుభ్రతపాటించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగరాణి, పోషణ్ బ్లాక్ కో ఆర్డినేటర్ శశికళ, అంగన్వాడీ టీచర్లు సురేఖ, లక్ష్మి, మహేశ్వరమ్మ , పుష్ప,సునీత , గర్భిణులు, మల్దకల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

అరగిద్ద- గట్టు బస్సును నడుపాలని విద్యార్థుల ఒందోళన



గట్టు : మండలంలోని పెంచికల పాడు గ్రామం వద్ద అరగిద్ద - గట్టు బస్సును ప్రతిరోజు నడుపించాలని విద్యార్థులు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యార్థులు, గ్రామ ప్రజలు ఆందోళన చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న గద్వాల్ డిపో మేనేజర్ మంజుల పెంచి కల పాడు గ్రామానికి చేరుకొని విద్యార్థులు, గ్రామస్తులతో మాట్లాడి బస్సు సమయపాలనలో కొంత జాప్యం జరిగింది వాస్తవం. ఇప్పటి నుంచి ఆలా జరగకుండా చూస్తామని డిపో మేనేజర్ పేర్కొన్నారు. ఈ సంద ర్భ ంగా విద్యా ర్థులు, గ్రామస్తులు ఆరగిద్ద - గట్టు బస్సును ప్రతిరోజు వచ్చే విధంగా చూడాలని డిపో మేనేజర్‌కి వినతి పత్రం సమ ర్పించారు. ఇప్పటినుంచి ప్రతిరోజు అరగిద్ద గట్టు బస్సును నడిపి విధంగా చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ తెలుపడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీం పాషా, మాజీ సింగల్ విండో అధ్య క్షుడు అంగడి బస్వారాజు, హను మంత్ రెడ్డి, నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకుడు కుర్వ ఆంజనేయులు, బీజేపీ నాయకుడు వడ్ల రాఘవేంద్ర, అలీ, గని, శంకర్,రహిమాలి, చౌడప్ప, రఫీ, గోపాల్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ సమావేశం



ధరూర్ : హైదరాబాద్ గాంధీభవన్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ సమావేశానికి హాజరైన సోషల్ డెమోక్రటిక్ ఫోరం బృందం మెనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన కొనసాగిన సమావేశంకు హాజరైన మాజీ ఐఏఎస్ సోషల్ డెమోక్రటిక్ ఫోరం కన్వీనర్ ఆకునూరి మురళి, కో కన్వీనర్ గొంగళ్ల రంజిత్ కుమార్ తెలంగాణలో విద్యా వైద్యం, వ్యవసాయం ఎట్లుండాలి ,తెలంగాణలో అవినీతిని ఎట్లా నిర్మూలించాలి ,తెలంగాణలో కుల గణన ఎందుకు చేయాలి.. తెలంగాణలో ఉద్యోగాల భర్తీ ఉపాధి కల్పన ఎట్లుండాలి? తదితర అంశాలపై మేనిఫెస్టో కమిటీకి నివేదికలు అందజేసి చర్చించిన సోషల్ డెమోక్రటిక్ ఫోరం ప్రతినిధి బృందం. ఈ సమావేశంలో పాల్గొన్న సీఎల్పీ లీడర్ బట్టి విక్రమార్క,మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ,పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, మాజీ మంత్రి గడ్డం ప్రసాద్, రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు,మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ పాల్గొన్నారు.



విద్యార్థికి ఘన సన్మానం

గట్టు : మండలంలోని తుమ్మలి పల్లి గ్రామనికి చెందిన బీ. రఘునాయుడు కుమారుడు బీ. రవీంద్ర నాయుడు ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంతో మంగళవారం పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు , గద్వాల్ అసెంబ్లీ అధ్యక్షులు బండారి రాజు , పట్టణ అధ్యక్షులు బోయ మండ్ల రవిలు మాట్లాడుతూ ఆనాడు బాబాసాహెబ్ అంబేద్కర్ పేదరికంలో పుట్టినప్పటికీ ఏరోజు చదువుపట్ల వెనక్కు తగ్గకుండా పేదరికాన్ని జయిస్తూ..చదువుకోవడం వల్లే భారతదేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి విద్యార్థి మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రీ బాయ్ పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్‌లను ఆదర్శంగా తీసుకొని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి



మల్దకల్ : ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని హోమియోపతి డాక్టర్ జయమ్మ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెూమియోపతి విభాగం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని , విద్యార్థులకు మల్దకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హోమియోపతి డాక్టర్లచే మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం సరిగా లేని విద్యార్థులకు మందులు, వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా సూచనలు, సలహాలు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రమేష్ లింగం మాట్లాడుతూ విద్యార్థులు తగిన పౌష్టిక ఆహారంతో కూడిన భోజనం సమయానికి తీసుకుంటూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులుగౌడ్, నరసింహులు, పీహెచ్‌సీ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

తిరగబడదాం.. తరిమికొడదాం..



జోగులాంబ గద్వాల : గద్వాల నియోజకవర్గంలోని రాఘవేంద్రనగర్ కాలనీలో బుధవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తిరగబడదాం- తరిమికొడదాం కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చార్జ్ షీట్ చైర్మన్ ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ తో పాటు డా.కురువ విజయ్ కుమార్ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ సభ్యులు, గద్వాల నియోజకవర్గ కో- ఆర్డినేటర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ గంజిపేట్ శంకర్,టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇసాక్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దీపక్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు దినేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు బుజ్జమ్మ , వివిధ మండలాల అధ్యక్షులు , కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి : మండలంలోని వెన్నచర్ల గ్రామానికి చెందిన వంగూరి పుల్లయ్య అనారోగ్యంతో బాధపడుతూ నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. ఈ విషయం తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వెంటనే స్పందించి వంగూరి పుల్లయ్య కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేయవలసిందిగా ఎంపీపీ ప్రధాన అనుచరులు వి.బాలింగ ఆచారికి తెలుపగా గురువారం బాలింగాచారి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను ప్రరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో తమకు ఆర్థిక సాయం చేసిన ఎంపీపీకి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంబడి నాగేంద్రం, సుదర్శన్, స్వామి, జనార్ధన్ తదితరులు ఉన్నారు.



తపాలా ఖాతాలపై అవగాహన



నారాయణపేట టౌన్ : డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా బైరం కొండ బీ.ఓ పరిధిలో ఉన్న ఎక్లాస్పూర్ గ్రామంలో బుధవారం ఎస్పీ ఆదేశాల మేరకు.. ఐపీఓ నారాయణపేట ఆధ్వర్యంలో తపాలా ఖాతా లపై, పోస్ట్ ఆఫీస్ బీమా పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ డివిజన్ ఎస్పీ ఎంఏ అలీన్ అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ఖాతాలపై ప్రజలకు అవగాహన కల్పించి 75 పి ఓ ఎస్ బి, అకౌంట్లు, 5 తపాలా బీమాలను ఓపెన్ చేయించారు. ఈ కార్యక్రమానికి ఎక్లాస్పూర్ సర్పంచ్ జమున భాయ్, ఎంపీటీసీ రామ్‌రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో ఐపీఓ రవికుమార్, నారాయణగౌడ్, డీఓఏ మేల్ ఓవర్సీస్ ఉమాకాంత్ , బీపీఎం నరేష్ కుమార్ తోటి బీపీఎంలు, ఏబీపీఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య మేళాను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : భారత రాష్ట్రపతి మురుము దేశవ్యాప్తంగా వర్చు వల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ఆరోగ్య మేళా కార్యక్రమంలో నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష , వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ ఆరోగ్య మేళా ద్వారా నిర్వహించాల్సిన కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ పకడ్బందీగా నిర్వహించాలని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ఆరోగ్యం ఎలా కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించేందుకు వైద్య సిబ్బంది సహకరించాలని అన్నారు.

ఎంఎస్‌పీ చట్టాన్ని చేయాలి

ఏఐపీకేఎంఎస్ నాయకుల డిమాండ్

ఊట్కూర్ : రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల కోసం పార్లమెంటులో ఎంఎస్‌పీ చట్టాన్ని చేయాలని , మోడీ రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఏఐపీకేఎస్, ఏఐపీకేఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అవసలోనిపల్లి గ్రామంలో రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సాధారణ సభ్యుల సమావేశం వై చెన్నప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు జీ. వెంకట్ రెడ్డి, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షులు సలీమ్, ఉపాధ్యక్షులు ఎల్కోటి, చన్నప్ప, మాట్లాడుతూ నేడు వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్నదన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధర నిర్ణయించేందుకు స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల పైగా రైతాంగం ఉద్యమాలు కారణంగా 3 నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నదన్నారు. మద్దతు ధరలకే గ్యారెంటీ చట్టం తీసుకొస్తామని మోడీ ప్రభుత్వం రైతులకు రాతపూర్వకంగా హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్న హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీ పెట్టుబడిదారి వర్గాలకే వ్యవసాయాన్ని కట్టబెట్టెందుకై విద్యుత్ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నదని అన్నారు. కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్న ఎలాంటి గుర్తింపు, ప్రభుత్వం నుంచి సహాయం లేక అప్పుల బారినపడి ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, చీడపీడలతో తీవ్రంగా పంటల నష్టం వస్తూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులు, ప్రైవేటు అప్పులు పెరిగిపోతున్నాయని, అప్పుల నుంచి విముక్తి లభించడం లేదన్నారు. వ్యవసాయ కూలీలు చాలీచాలని బ్రతుకులేడిస్తూ దీనవస్తాలో బతుకు తున్నారన్నారు. గ్రామాలలో విడిచి ఇతర ప్రాంతాలకు పనులకు వలస పోవడం కొనసాగు తున్నదని పేర్కొన్నారు. రైతు వ్యవసాయ రంగ, కార్మికుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం జనరల్ బాడీ సమావేశం లో నూతన కార్యవర్గాలని ఎన్నుకున్నారు. ఏఐపీకేఎంఎస్ అవు సలోని పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా వడ్డే మహాదేవ్, కార్యదర్శిగా బాలప్ప, కోశాధికారిగా కృష్ణలతో పాటు నరసమ్మ అంజి, రాజు భీమేష్ ,ఆశప్పలు సభ్యులుగా ఎన్నికయ్యారు. ఏఐకేఎస్అవుసలోని పల్లి గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోలప్ప, ఉపాధ్యక్షులుగా మల్లప్ప, కార్యదర్శిగా



చంద్రప్ప, కోశాధికారిగా బాబులతో పాటు సభ్యులుగా బీ. కాశిమప్ప, భీమప్ప, రాజు, ఇద్దరు కోఆప్షన్ సభ్యులను ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, రాము, మాషప్ప, ఉలిగమ్మ మహిళలు పాల్గొన్నారు.

అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీల సమ్మె బుధవారం నాటికి మూడవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సీఐటీయూ గౌరవ అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం హాజరై మాట్లాడుతూ అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని , కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, ఆయలకు 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ లను కాపాడాలని, పెన్షన్, ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభు త్వాన్ని కోరారు. ప్రభుత్వం వివిధ సర్వేల పేరుతో అంగన్వాడీలకు పని భారం మోపుతూ పనికి తగ్గ వేతనం చెల్లించాలని అన్నారు. అంగన్వాడీలను బెదిరింపులకు గురి చేయడం సరైనది కాదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ యొక్క హక్కుల కోసం పోరాడే హక్కు రాజ్యాంగంలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో నమోదును గడుపులోగా పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్



ఊట్కూర్ : ఓటరు జాబితా లో నమోదు ఈనెల 19 చివరి తేదీ ఉన్నందున గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ బి ఎల్ ఓ లను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రమైన ఉట్కూరు రైతు వేదిక భవనం తహసీల్దార్ కార్యాలయంలో మండలం స్పెషల్ డ్రైవ్ సందర్భంగా ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించి ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను ఎలాంటి పెండింగ్ లేకుండా వెంటనే వాటిని పరిశీలించి ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. మరణించిన వారి డెత్ సర్టిఫికెట్ తీసుకుని తొలగించాలన్నారు. ఈనెల 19న చివరి తేదీ ఉన్నందున ఓటరు జాబితా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

సబండ వర్గాలకు అండగా తెలుగుదేశం పార్టీ



మహమ్మదాబాద్ : సంబండ వర్గాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ అన్నారు. బుధవారం ఉమ్మడి గండీడ్, మహమ్మదాబాద్ మండల కేంద్రాలలో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం దేశ పల్లి ఎక్స్ రోడ్ లో పల్లవి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. మొదటగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ని అరెస్టు చేసి జైల్లో పెట్టినందుకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గండేడ్ మండల పరిధిలోని ఆసిరెడ్డిపల్లి, మన్సూర్ పల్లి, జానంపల్లి గ్రామాల నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల నుంచి దా దాపు 150 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ సమక్షంలో చేరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాంస్కృ తి విభాగ అధ్యక్షులు చంద్రా స్, మాజీ ఎంపీపీలు కొమురెల్లి లక్ష్మయ్య, అలివేలు అనురాధ, టిడిపి సీనియర్ నాయకుడు బాలముకుందం, టీడీపీ కార్యకర్తలు రామన్న మాదిగ, వెంకటయ్య చంద్రయ్య, ఆశన్న, కిష్టయ్య, చంద్రయ్య, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో .. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



వీపనగండ్ల : మండలంలోని గోపాల్దిన్నె గ్రామం మాజీ సర్పంచ్ పద్మమ్మ కురుమయ్య ఆహ్వానం మేరకు.. వారి కుమారుడు రవీందర్ సహనల వివాహ రిసెప్షన్ కు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, మాజీ పానగల్ సింగల్ విండో చైర్మన్ బాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు ఇంద్ర కం కంటి , వెంకటేష్, వీపనగండ్ల సర్పంచ్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, చక్ర వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉదారత చాటిన మంద రత్నకుమారి

రేవల్లి : గోపాల్ పేట మండలంలోని పొల్కెపహాడ్ గ్రామంలో, ఎంపీపీ మంద రత్నకుమారి తిరుపతి రెడ్డి, విద్యార్థుల సౌకర్యార్థం రూ. 30 వేల రూపాయల సొంత డబ్బులతో బస్ పాస్ లు ఇప్పించి, పొల్కెపహాడ్ నుంచి వనపర్తి బస్ సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ బస్సును, వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త, వంగూరు ప్రమోద్ రెడ్డి ప్రారంభించారు.



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ప్రమాద సమయాల్లో 100కు డయల్ చేయండి
- డీఎస్పీ సత్యనారాయణ



నర్వ : సైబర్ నేరగాళ్ల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాద సమయాల్లోనైన మీ రక్షణ కోసమే మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని నారాయణపేట జిల్లా డీఎస్పీ సత్యనారాయణ పేర్కొన్నారు. బుధవారం నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మండల ప్రజలకు రోడ్డు ప్రమాదాలు, సోషల్ మీడియా,బాల కార్మికుల నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, దొంగతనాలు,సీసీ కెమెరాల ఏర్పాటు తదితర విషయాలపై నర్వ ఎస్సై సీహెచ్ కుర్మయ్య ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళు ప్రజలను మోసం చేసేందుకు కొత్త కొత్త విధానాలను ఎంచుకుంటున్నారని వారి బారిన పడి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి మీ బ్యాంకు అకౌంట్ వివరాలు, ఓటీపీలు చెప్పాలని కోరితే ఎలాంటి సమాచారం ఇవ్వకూడదన్నారు. ప్రజలు అత్యవసర సమయంలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 18వ తేదీ నుంచి గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం , మిలాద్ ఉన్ నబీ పండుగలు ఉన్నందున హిందూ,ముస్లింలు కులమతాలకు అతీతంగా పండుగలను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మరికల్ సీఐ రాజేందర్, మక్తల్ సీఐ శ్యామ్ లాల్, కృష్ణ ఎస్సై విజయ భాస్కర్, మాగనూర్ ఎస్సై పరమేశ్వర్, మరికల్ ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి, ధన్వాడ ఎస్సై రమేష్, నర్వ ఏఎస్ఐ రాజేశ్వరరావు తో పాటు ఇద్దరు ఎసైలు, 30 మంది కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

టీ-హబ్‌పై అవగాహన



నారాయణపేటటౌన్ : తెలంగాణ రాష్ట్ర టీ -హబ్‌ను రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బుధవారం నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి కి ప్రత్యేకంగా టీ-హబ్‌ను చూయించి వివరించారు. మంత్రి కేటీఆర్ హైదరాబాద్‌లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షణలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దిన దిన అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. అనంతరం నారాయణపేట ఎమ్మెల్యే టీ-హబ్ ను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆవిష్కరణలతో వెళ్లండి అనే నినాదంతో స్టార్టప్‌లకు ఇంక్యుబేటర్‌గా తెలంగాణ రాష్ట్రంలో రూపొందిన పథకమే టీ-హబ్. ఈ పథకాన్ని తొలిసారి 2015 నవంబర్‌లో లాంచ్ చేశారు. ఇది 1800కి పైగా జాతీయ, అంతర్జాతీయ స్టార్టప్‌లకు మెరుగైన సాంకేతికతను, ప్రతిభను,మెంటార్లను, కస్టమర్లను, కార్పొరేట్లను, ఇన్వెస్టర్లను, ప్రభుత్వ ఏజెన్సీలను అందించిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన హైదరాబాద్‌ను గొప్ప అభివృద్ధి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి జరిగిందని ఎంఎల్ఏ ఎస్.రాజేందర్ రెడ్డి తెలిపారు.

మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్‌కు బీజేపీ నాయకుల గాలం..!

- జడ్చర్ల సీటు ఇస్తామని ఆఫర్
- స్పష్టమైన హామీ ఇస్తేనే పార్టీలో చేరుతా : చిత్తరంజన్ దాస్



నవతెలంగాణ- కల్వకుర్తి

మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్‌కు బీజేపీ నాయకులు గాలం వేస్తున్నారు. కల్వకుర్తి సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అభ్యర్థిత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన మాజీ మంత్రి ఈ మధ్యకాలంలో సైలెంట్ అయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీజేపీ నాయకులు ఆయనకు గాలం వేస్తున్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో పాటు రాష్ట్రానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు చిత్తరంజన్ దాస్‌ను సంప్రదిస్తున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో జడ్చర్ల నియోజకవర్గం నుంచి బీజేపీ టికెట్ ఇస్తామని మాజీ మంత్రి డీకే.అరుణతో పాటు, మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి తదితరులు ఆఫర్ ఇచ్చినప్పటికీ ఆయన పోటీ చేయడానికి సిద్ధంగా లేనట్లు సమాచారం. జాతీయస్థాయిలో కార్పొరేషన్ లేదా ఏదో ఒక గుర్తింపు ఉండే పదవి ఇస్తేనే బీజేపీలో చేరుతానని జాతీయ నాయకులకు స్పష్టం చేసినట్లు సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌తో పాటు మహబూబ్‌నగర్ మాజీ ఎంపీ ఏపీ.జితేందర్ రెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి తదితరులు బుధవారం కల్వకుర్తి పట్టణంలోని చిత్తరంజన్ దాస్ స్వగృహానికి చేరుకొని ఆయనతో చర్చలు జరిపారు. పార్టీలో చేరాలని స్వాగతించగా ఆయన జాతీయస్థాయిలో గుర్తింపు తగిన పదవి ఇస్తేనే పార్టీలో చేరడానికి సిద్ధమని వారితో స్పష్టం చేసినట్లు సమాచారం. 2014, 2018 అసెంబ్లీ ఎన్నికలలో స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన బీజేపీ అభ్యర్థి ఆచారిని ఈసారి ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలిపించాలని జాతీయ నాయకత్వం వ్యూహరచన చేస్తుంది. ఈ నేపథ్యంలోని అధికార పార్టీలో అసంతృప్తిగా కొనసాగుతున్న నాయకులకు గాలం వేసే పనిలో పడ్డారు.

హైదరాబాద్‌కు తరలిన.. మధ్యాహ్న భోజన కార్మికులు



నారాయణపేట టౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్ బయలుదేరారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు ఇవ్వాలని, పెరిగిన వేతనం అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర జరిగే మహాధర్నకు నారాయణపేట, మరికల్, మాగనూరు, కోస్గి మండలాల నుంచి దాదాపు 200 మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికులు బయలుదేరారు. తరలివెళ్లిన వారిలో సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ ఆంజనేయులు, మధ్యాహ్న భో జన కార్మికసంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య జిల్లా నాయకులు రవి కుమార్,తిరుపతమ్మ,అనిత,మణిమాల, పద్మమ్మ ఆశమ్మ తదితరులు ఉన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల సొంతం

- సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ చంద్రమౌళి

నవతెలంగాణ - బిజినేపల్లి

ప్రపంచ పోరాట చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ దున్నేవాడికే భూమి కావాలని స్వేచ్ఛగా జీవించే హక్కు అందరిని దురాని బాంచన్ అన్న మట్టి చేతులకు పిడికిలి బిగించి తిరుగుబాటు రుచి చూపిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల సొంతమని తెలంగాణ ప్రాంతాన్ని నిజాం రజాకారులు దొరలు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి 4500 మందిని బలిదానం చేసిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ సీపీఐ అన్నారు. అంత మాత్రమే పోరాటాన్ని నిర్వహించిన కమ్యూనిస్టుల పాత్రను కనుమరుగు చేసేందుకు కుటిల రాజకీయాలకు కొన్ని పార్టీలు సంఘాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వాటిని అంగీకరించేది లేదు అని ఆయన తేల్చి చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాట 75వ వారోత్సవాల్లో భాగంగా బుధవారం బిజినపల్లి అంబేద్కర్ చౌరస్తాలో నాగర్ కర్నూల్ జిల్లా స్థాయి వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ చంద్రమౌళి , సీపీఐ బిజినపల్లి మండల కార్యదర్శి పీ. కృష్ణాజి ప్రసంగించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది లక్షల ఎకరాల భూమిని దున్నేవాడికి భూమిని భూమిలేని నిరుపేదలకు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులకు దక్కుతుంది అన్నారు . నేడు అసలు చరిత్రను దాచిపెట్టి వీర యోధుల కులాల పేరు చెప్పి రాజకీయం చేసే నీచ సంస్కృతికి స్వస్తి చెప్పాలని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మఖ్దూమ్ మోహినొద్దీన్ చిత్రపటానికి పూలదండలతోటే నివాళులు అర్పించడం జరిగింది. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి పెద్ద ఎత్తున నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి బిజినపల్లి మండల కార్యదర్శి పీ. కృష్ణ జి అధ్యక్షత వహించగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఈ చంద్రమౌళి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ , ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు సీపీఐ నాయకులు రవి , నారాయణ, డీ రాములు వడమాన్ సాయిలు , సీపీఐ బిజినపల్లి మండల నాయకులు 20 మంది పాల్గొన్నారు.

ఆటలపోటీల ప్రారంభం



ఊట్కూర్ : పాఠశాల స్థాయి విద్య గేమ్స్ లో భాగంగా మండల స్థాయి సెలక్షన్ ఆటలు మండల కేంద్రమైన ఉట్కూరులో ఎస్సై గోకరి ప్రారంభించారు. మండల స్థాయి క్రీడల్లో సెలక్షన్ అయిన విద్యార్థులకు జిల్లా స్థాయి ఆట పోటీల్లో పాల్గొనవలసి ఉంటుందని ఉపాధ్యాయుల బృందం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం సురేష్ , ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జి నర్సింలు, వ్యాయామ ఉపాధ్యాయులు రత్నయ్య, తిరుమలేష్ , నరేష్, శ్రీధర్ , మంజులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఎస్పీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



వనపర్తి : వనపర్తి నియోజక వర్గంలోని పలు మండల కేంద్రాలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ లో చేరారు. వనపర్తి నియోజకవర్గం లోని రేవల్లి, పెబ్బేరు ,శ్రీరంగాపురం , మండలం తాటిపాముల,తిప్పాయిపల్లి,శ్రీరంగాపురం ,కంభాళపురం ,నాగరాల ,జానంపేట్ ,అయ్యావా రిపల్లి ,శాఘపుర్,రాంపురం ,రామమ్మపేట్ , బుడిదపాడు, మునిగమాను దిన్నే, గ్రామాలు, దళిత వాడ నుంచి కాంగ్రెస్, బిఎస్పి పార్టీల నాయకులు 250 మంది వరకు చేరారని పేర్కొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహం దగ్గర మండలంలోని మోట్లంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ జయమ్మ నాగన్న ,వార్డ్ మెంబర్లు మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి బీ.ఆర్.ఎస్. పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరడం జరిగింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి : ఎంపీడీవో



ఊట్కూర్ : మొక్కలను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి సంరక్షించాలని ఎంపీడీవో రమేష్ కుమార్ అన్నారు. మండలంలోని నిడుగుర్తి , లక్ష్మీ పల్లి గ్రామాల రోడ్ల ఇరువైపున నాటిన మొక్కలను, మొక్కల దగ్గర పనిచేస్తున్న వారిని పరిశీలించారు. అనంతరం పలు సూచనలు చేశారు.

చంద్రబాబు అరెస్టుపై టీడీపీ నాయకుల నిరసన

తెలకపల్లి : బాబు అరెస్టుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో టీడీపీ నాయకులు నిరసన చేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి పోనుగుటి శ్రీపతిరావు, మండల అధ్యక్షులు తుమ్మ కురుమయ్య, మైనార్టీ సెల్ కార్యదర్శి రియాజ్ పాషా, పార్లమెంట్ కార్యదర్శి జాఫర్, బిజినపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు సుల్తాన్ జి, తుమ్మ నరసింహ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

కోడేరు : మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన గోపాల సుజాత అనే మహిళ హార్ట్ ప్రాబ్లమ్ తో సోమవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంగళవారం మృతురాలి కుటుంబానికి నివాళులర్పించి పరామర్శించారు.అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు.

బాధితుడికి ఆర్థిక సహాయం

మదనాపురం : పట్టణ కేంద్రానికి చెందిన పోటో గ్రాఫర్ మ్యాతర్ల తిరుపతయ్య గత నెలలో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో బ్రెయిన్ సర్జరీ చేసుకున్నారు.విషయం తెలుసుకున్న తోటి ఫోటో,వీడియో గ్రాఫర్లు తిరుపతయ్యను మంగళవారం పరామర్శించి చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 12,500రూపాయలను ఆర్థిక సహాయం అంది ంచింది .కార్యక్ర మంలో పోటో అసోసియేషన్ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, అధ్యక్షులు గోపాల్,కోశాధికారి వంశీ,శ్రీను సభ్యులు రాజు,అజ్జకొలు అంజి, మహేష్ ,శ్రీను, అల్లావుద్దీన్,తిర్మలాయపల్లె రాములు,కర్నూల్ శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాలలో రాఘవేందర్ రెడ్డి..

వెల్దండ : మండల పరిధిలోని కొట్ర గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలలో కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల కులస్తుల నూతన పోచమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్సీ కులస్తుల బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు

పదర : మండల కేంద్రంలోని మంగళవారం ఎల్లమ్మ దేవాలయం ధర్మకర్త రామలింగ యాదవ్, సర్పంచ్ నల్ల పోతుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, నాయకులు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుదీకరణ పనులు ప్రారంభం..



రేవల్లి : మంత్రి నిరంజన్ రెడ్డి గారి చొరవతో- ఆర్ఎన్ఆర్ సెంటర్ లలో విద్యుదీకరణ పనులు ప్రారంభం చేశారని బండరాయిపాకుల మరియు కొంకలపల్లి ప్రజలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి "పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం" లో భాగంగా చాలా గ్రామాలు ముంపునకు గురి అయ్యాయి. అందులో రేవల్లి మండలానికి సంబంధించిన నాలుగు గ్రామాలు ఉన్నాయి. అందులో పూర్తిగా మునిగిపోయినవి బండరాయిపాకుల మరియు కొంకలపల్లి గ్రామాలు. గౌరీదేవి పల్లి మరియు నాగపూర్ గ్రామాల వ్యవసాయ భూములు మాత్రమే ముంపునకు గురి అయ్యాయి అని సమాచారం. ముంపునకు గురైన భూములకు రాష్ట్ర ప్రభుత్వం అంచనా కట్టి, నష్టపరిహారం కూడా ప్రకటించిందన్నారు. అదేవిధంగా ఇళ్లను కోల్పోయిన బండరాయపాకుల మరియు కొంకలపల్లి గ్రామస్తులకు రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్మెంట్ కింద పునరావాసాన్ని కూడా ఏర్పాటు చేసింది. గత మూడు సంవత్సరముల నుండి ఈ ఆర్ఎన్ఆర్ సెంటర్లలో విద్యుదీకరణ పనులు మాత్రం జరగలేదన్నారు. దీనికి కారణం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్ళు కరెంట్ డిపార్ట్మెంట్ వారికి చెల్లించాల్సిన డబ్బు చెల్లించకపోవడం అని తెలిసిన విషయమే. దీని విషయమై ఆయా గ్రామాల సర్పంచులు మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లడం వలన, మంత్రి తన యొక్క సమయాన్ని వెచ్చించి చొరవ చూపడంతో, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్ళు కరెంట్ డిపార్ట్మెంట్ వాళ్లకి డబ్బులు చెల్లించారు. కరెంటు డిపార్ట్మెంట్ వాళ్లకి డబ్బులు చేరడంతో వనపర్తి జిల్లా విద్యుత్ అధికారి నాగేంద్ర కుమార్ ,వనపర్తి జిల్లా డివిషనల్ అధికారి నరేంద్ర కుమార్ , రేవల్లి మండల విద్యుత్ అధికారి అయిన శ్రీశైలం గారిని పిలిపించి బండరాయిపాకుల మరియు కొంకలపల్లి ఆర్ఆర్ సెంటర్ల విద్యుదీకరణ పనులు ప్రారంభించమని ఆదేశాలు జారీ చేశారు.

మొండి బకాయిలను సక్రమంగా వసూలు చేయాలి: కలెక్టర్



వనపర్తి : స్వయం సహాయక సంఘాలలో రుణాలు తీసుకున్న వారి నుండి మొండి బకాయిలు లేకుండా సక్రమంగా తిరిగి చెల్లింపులు జరగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. మంగళవారం తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, సెర్ప్, మెప్మా సిబ్బందితో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు అంశాల పై సూచనలు చేశారు. బ్యాంక్ లింకేజి రుణాలు తక్కువ గా ఉన్న మండలాలు పానగల్ పెద్దమందడి, వీపనగండ్ల, పెబ్బేరు, గోపాలపేట మండల సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మొండి బకాయిలు ఉన్న వారి నుండి రుణాలు తిరిగి చెల్లించి వారం రోజుల్లో 2 శాతం ఉన్న బకాయిలను 1శాతానికి తగ్గించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలు క్రొత్త ఆలోచనలతో ఉపాధి పొందే విధంగా దృష్టి పెట్టాలని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా స్వీప్ యాక్టివిటీ లు నిర్వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చూడాలన్నారు. ముగ్గుల పోటీలు సైతం స్వీప్ యాక్టివిటీ కింద నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయాల్సిందిగా సూచించారు. జ్యోతిబా పూలే చెప్పిన ప్రకారముగా ప్రతి ఇంటిలో ఒక మహిళ చెబితే అందరికీ చెప్పినట్టుగా అవుతుందని ఉదహరించారు. సెప్టెంబర్ 16వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించనున్నారు. బస్సు వసతి, భోజనవసతి కల్పించాలని మండల అభివృద్ధి అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఈ సమావేశానికి నర్సింహులు, డి.పి. ఒ సురేష్, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహా రెడ్డి, ఎంపిడిఒ లు, సి.సి లు, అర్.పి.యం. లు పాల్గొన్నారు.

ప్రయత్న లోపమే నిజమైన ఓటమి

- కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ విద్యారాణి

నవతెలంగాణ- బిజినేపల్లి

గమ్యాన్ని చేరుకునేందుకు ప్రతి ఒక్కరూ మొదటి ప్రయత్నంలోనే సాధించాలని భావించడం జరుగుతుందని విజయం సాధించిన వారే కాకుండా ఓటమి చెందిన వారు కూడా లోపాలను సరి చేసుకొని ప్రయత్నం చేసుకుంటూ ముందుకు వెళ్తే విజయం సాధించడం జరుగుతుందని విజయ సాధనకు ప్రయత్నం చేయకపోవడమే ఓటమి అని శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ విద్యా రాణి వివరించారు మంగళవారం విద్యార్థులకు నైపుణ్యం పెంచేందుకు శిక్షకులచే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గురువు విద్యార్థులు తమకంటే ఉన్నత స్థానంలో ఉంటే ఎంతో సంతోషిస్తారని విద్యార్థులకు లక్ష్యాలను ఎలా అధగమించాలో వివరించేందుకే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం శిక్షకులు ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ ట్రైనర్, మాజీ డిప్యూటీ డిల్లీ స్పెషల్ పోలీస్, మాజీ ఆర్మీ కెప్టెన్ కె.అమర నారాయణ చౌదరి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృంధం కృష్ణయ్య,డాక్టర్ నాగరాజు,డాక్టర్ సుష్మ, శివ, రామకృష్ణ,స్వప్న, రాధాకుమారి, నాగలింగం, రవి కుమార్, రమేష్, కృష్ణతేజ, హమీద్, మనోజ్ కుమార్, యాదగిరి మరియు అధ్యాపకేతర బృందం జి.యాదగిరి, బాలస్వామి,కుర్మయ్య, అక్బర్, గణేష్, నాగేష్ పాల్గొన్నారు.

'డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులు పెంచాలి'

నవ తెలంగాణ -కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ లో చాలా తక్కువ పోస్టులు ఉన్నాయని, పోస్టులు పెంచాలని కోరుతూ మంగళవారం నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కుంభం రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుంచి ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ వెయ్యకుండా నిర్లక్ష్యం చేస్తే నిరుద్యోగులు అందరూ ఏకమై డీఎస్సీ నోటిఫికేషన్ వెయ్యాలని పోరాటాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 5089 ఉపాధ్యాయ పోస్టులతో డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసింది. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు 13,500 పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని అసెంబ్లీ లో కేసీఆర్ ప్రకటించారని, కానీ ఇటీవల ప్రకటించిన డీఎస్సీలో కేవలం 5,089 పోస్టులకు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారని రామకృష్ణ గౌడ్ ఆరోపించారు. ఇటీవల ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్ చూసి నిరుద్యోగులు తీవ్ర నిరాశ చెందుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నిరుద్యోగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త సంజయ్ ,ప్రతాపరెడ్డి ,సురేష్ శిరీష ,మహాలక్ష్మి, పుష్ప ,పావని ,కృష్ణవేణి, ఇంద్రయ్య ,గోవర్ధన్, రామస్వామి, శ్రీకాంత్ ,హరీష్, వెంకటేష్ ,రమేష్, రాము, రామకృష్ణ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణ కోసం పాలకులపై ఒత్తిడి తీసుకురావాలి '

నవ తెలంగాణ- కందనూలు

ఈనెల 18 నుంచి 22 వరకు జరుగు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలోనే ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదింప చేయాలని, బిజెపి నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నాగర్ కర్నూల్ జిల్లా పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట,ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. నాగర్ కర్నూలు జిల్లా పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట, ఎంఎస్పి జిల్లా కో కన్వీనర్ కరిగల్ల దశరథ మాదిగ, ఎమ్మార్పియిస్ జిల్లా కన్వీనర్ సొట కాశీ%శీ% మాదిగ అధ్యక్షతన జరిగిన ప్రారంభ రిలే నిరాహారదీక్షల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాగర్ కర్నూల్ జిల్లా ఇంచార్జ్ బకరం శ్రీనివాస్ మాదిగ దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈనెల 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలోనే చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలకులతో పాటు ప్రతిపక్షాలు కూడా ఎస్సీ వర్గీకరణ కోసం పాలకులపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు.ఈ దీక్ష లో ఎమ్మెస్పీ మండల ఇంచార్జి నాగయ్య, నాయకులు వెంకటయ్య, మంగి చంటి, తరుణ్, రామ్, శేఖర్, మహేష్, జనార్ధన్, వరుణ్, నిశాంత్, శ్రీకాంత్, శ్రీ రామ్, ఆనంద్, కార్తీక్, బాలస్వామి, రాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజెపి, కాంగ్రెస్ పార్టీల దిష్టి బొమ్మల దహనం

నకందనూలు : ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా దగ్గరికి ర్యాలీగా వెళ్లి భారీ ఎత్తున బి ఆర్ ఎస్ బిజెపి కాంగ్రెస్ పార్టీల దిష్టి బొమ్మల దహనం చేయడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి మహరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 93శాతం ప్రజలు బీసీ,ఎస్సీ,ఎస్టీలు ఉండగా 7 శాతం లేని అగ్రకులలు.బిఆర్ఎస్ బీజీపీ , కాంగ్రెస్ టీజేఎస్ ,సీపీఐ, వైఎస్సార్సీపీ పార్టీ లకు నాయకత్వం వహించడ మేమిటి? ఇది పూర్తగా సామాజిక న్యాయ సూత్రానికి,భారత రాజ్యాంగ సమానత్వ భావనకి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంలి. అందుకే ఈ ఏడు అగ్రకుల పార్టీల వైఖరిని ధర్మసమాజ్ పార్టీ తీవ్రంగా నిరసిస్తుంది. 7 అగ్రకుల పార్టీల ముందు ధర్నా సమాజ్ పార్టీ ఏడు డిమాండ్లతో 15-08-2023 న వారికి లేఖలు రాయడంతో పాటు బహిరంగ ప్రకటన చేసి 15 రోజులు గడువు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన గడువు ముగిసింది కానీ ఇప్పటివరకు అగ్రకుల పార్టీల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో ధర్నా సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఏడు పార్టీల వైఖరిని నిరసిస్తూ భారీ పోరాటానికి సిద్ధమయింది. ఈ పార్టీల తీర్పు నిరసనగా ధర్మ సమాజ పార్టీ అన్ని జిల్లా కేంద్రాల్లో, నియోజకవర్గ కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో భారీ ధర్నాలకు పార్టీల దిష్టిబొమ్మల దహనానికి పిలుపునివ్వడం జరిగింది. 90% బిసి ఎస్సీ ఎస్టీ లకు ద్రోహం చేస్తూ సామాజిక అన్యాయం చేస్తున్న టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ ల దుష్ట రాజకీయాలను ఎండగడామన్నారు. నిరసన ధర్నాలు, దిష్టి బొమ్మల దహనమే కాకుండా ఈ పార్టీలన్నింటినీ ప్రజల్లో తిరగనివ్వమన్నారు. క్యాబినెట్ అంతా 93శాతం అణగారిన బీసీ,ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మండలాల బాధ్యులు కొప్పు సురేష్ మహారాజ్, విజయ్ మహారాజ్, భీమ్రావు మహారాజ్, రమేష్ మహారాజ్, భాస్కర్ మహారాజ్, మొగులాన్ మహారాజ్, బాలయ్య మహారాజ్, సాయి మహారాజ్, కురుమయ్య మహారాజ్, మధు మహారాజ్ డిఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దమ్మ ఆలయం నిర్మాణానికి విరాళం

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో పునర్నిర్మాణం చేస్తున్న పెద్దమ్మ దేవాలయం నిర్మాణానికి గ్రామానికి చెందిన మెండే రమేష్ రూ. 30 వేలు , గోరంట్ల జగన్ రూ. 15 వేలు ఆలయ నిర్మాణ కమిటీకి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మల్లేష్ యాదవ్ , వెంకటేష్ యాదవ్ , శ్రీను యాదవ్ , లక్ష్మణ్ యాదవ్ , మల్లేష్ యాదవ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ - తెలకపల్లి

మాల మహానాడు నియెూజకవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ చింత సత్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల భాస్కర్ లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మాలలు రాజకీయంగా ఎదగాలి, మాలలపై జరుగుతున్న అన్యాయాలను మాల మాదిగలను విడదీసే దిశగా కాలం చెల్లిన వర్గీకరణ అంశాన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా రాజకీయాల కొరకు దళితులను వాడుకుంటూ మాలలకు రావాల్సిన వాటాను సక్రమంగా ప్రభుత్వాలు పంచకుండా మాలలను చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాలల హక్కుల కోసం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో జరిగే విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు, మద్దెల చంటి, తుమ్మ రామకృష్ణ, గాజుల నారాయణ,చరణ్ ,భాస్కర్, రవి పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ- బిజినేపల్లి..

మండలంలోని గుడ్ల నర్వ గ్రామంలో మంగళవారం ఉదయం వడ్ల ఈశ్వరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చని పోయారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచి మల్లికార్జున నాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పి 5000 రూపా యల ఆర్థిక సహాయం అందజేశారు. . ఈ కార్యక్రమంలో గొల్ల రాజు, బాల లక్ష్మయ్య, చెట్ల శ్రీశైలం, భీముని సంతోష్ భీముని రాజు, లోకేష్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలంలోని మంగనూరు గ్రామం కి చెందిన చింతకాయల తిరుపతయ్య అనారోగ్యంతో మృతి చెందిన జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ మార్కెట్ చైర్మన్ గంగన ముని కురుమయ్య వారి కుటుంబాన్ని పరామర్శించిన వారి కుటుంబానికి పదివేల రూపా యల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ జాంగిర్ నాగిరెడ్డి శ్రీశైలం సత్యం కృష్ణయ్య, గ్రామ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

